


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 02-02-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 126 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు

## 'ఇంటి వద్దకే పెన్షన్'

- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన పింఛన్ల పండగ
- లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాల వెల్లువ
- వాలంటీర్లకు అందజేసిన స్మార్ట్‌ఫోన్ ద్వారా పంపిణీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన 'ఇంటి వద్దకే పెన్షన్' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు గ్రామ, వార్డు వలంటీర్లు వారి ఇంటి వద్దనే పెన్షన్‌లు అందజేస్తున్నారు. గ్రామ, వార్డు వలంటీర్లు తమకు అందజేసిన స్మార్ట్‌ఫోన్ల ద్వారా లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుకలో మరో విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చింది. శనివారం ఉదయం వలంటీర్లు స్వయంగా లబ్ధిదారుడు ఇంటికెళ్లి పింఛన్లు పంపిణీ చేసే గొప్ప కార్యక్రమం చేపట్టారు. పింఛన్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న ఫించన్ దారులకు డోర్ డెలివరీ విధానం ఎంతో ఆనందం కలిగిస్తోంది. తాము ఎప్పుడు ఉంటే అప్పుడే ఇంటికొచ్చి మాకు వలంటీర్లు పింఛన్లు ఇస్తుండడం సంతోషంగా ఉందని, దీని వల్ల తమకు ఎంతో మేలు జరుగుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటివద్దకే పెన్షన్ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి పట్టణం క్రిస్టియన్ పేటలో వార్డు వలంటీర్లతో కలిసి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్కే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పించన్ అందజేశారు.

విశాఖ జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ ఫించన్ల పంపిణీ తరువాయి 2లో..

# అద్భుత బడ్జెట్

- రెండున్నర గంటలకు పైగా ప్రసంగం
- గ్రామీణ, వ్యవసాయరంగాలకు పెద్ద పీట
- మధ్య, ఎగువ తరగతి వారికి ఊరట
- ఆదాయపన్ను చెల్లింపులో పలు మార్పులు
- బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

నరేంద్రమోదీ సర్కారు రెండోసారి అధికారంలోకి వచ్చాక ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్ ఇది. లోక్‌సభలో రెండున్నర గంటలకుపైగా బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మల.. గ్రామీణ, వ్యవసాయరంగాలకు పెద్ద పీట వేశారు. ఆదాయపన్ను చెల్లింపులో పలు మార్పులు తీసుకొచ్చారు. మధ్య, ఎగువ తరగతి వర్గాలకు ఊరటనిచ్చేలా వ్యక్తిగత ఆదాయపన్ను రేట్లలో మార్పులు చేశారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2020-21 ముఖ్యాంశాలివి.. 2వ పేజీలో..

### రెండున్నర గంటల ప్రసంగం..

రికార్డుస్థాయిలో రెండున్నర గంటలకుపైగా సుదీర్ఘంగా కొనసాగిన బడ్జెట్ ప్రసంగం సందర్భంగా షుగర్ లెవల్స్ తగ్గడంతో రెండు పేజీలు చదవకుండానే తన ప్రసంగాన్ని ముగించిన ఆర్థిక మంత్రి నిర్మల. నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది.

### యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి



దిల్లీ: ఆధునిక భారత నిర్మాణానికి కావాల్సిన నైపుణ్యాలపై దృష్టి పెట్టినట్లు ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. శనివారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. 'నీలి విప్లవం'తో మత్స్య పరిశ్రమలో విస్తృత అవకాశాలున్నాయి. దేశ ఆరోగ్య రంగానికి ఆయుష్మాన్ భారత్ కొత్త దశను నిర్దేశిస్తుంది. దేశంలో వైద్య పరికరాల తయారీకి ఎన్నో అవకాశాలున్నాయి. బడ్జెట్‌లో స్మార్ట్ సిటీలు, డేటా సెంటర్ పార్కులు వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

### రాష్ట్రానికి ఇది నిరుపయోగం



న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్ తమకు నిరాశ కలిగించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ నిరుపయోగమని పెదవి విరిచారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన శనివారం పార్లమెంట్ ఆవరణలో వైఎస్సార్ సీపీ ఎంపీలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ద్రవ్యోల్బణం పెరగడం మంచి పరిణామం కాదు. బడ్జెట్‌లో కొన్ని అనుకూల, ప్రతికూల అంశాలు ఉన్నాయి. డిపాజిటర్ల బీమ లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచడం తరువాయి 2లో..

### ఏపీకి కేంద్రం మొండిచేయి



విశాఖ సిటీః ప్రస్తుత బడ్జెట్ చాలా నిరాసపరిచిందని విశాఖ పట్నం ఎంపీ ఎంవీవీ సత్య నారాయణ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం మొండిచేయి చూపించిందన్నారు. లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మాట్లాడారు . బడ్జెట్‌లో కొన్ని సానుకూల, ప్రతికూల అంశాలున్నట్లు చెప్పారు. ప్రత్యేక హోదా కోసం ఎదురు చూసినప్పటికీ నిరాశే ఎదురైందన్నారు. విశాఖపట్నం, విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నా కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి బడ్జెట్‌లో తరువాయి 2లో..

### ఇది వ్యూహాత్మక బడ్జెట్ : రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ 2020-21పై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. ఇది వ్యూహాత్మక బడ్జెట్ అని కొనియాడారు. ప్రజల అంచనాలను నిజం చేస్తూ.. జాతీయ లక్ష్యాలను చేరుకోవడానికి, ప్రాధాన్యతాంశాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో మన దేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక ఏడాది వరకల్లా మనం చేరాలనుకున్న 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని తాజా బడ్జెట్ నిర్దేశించిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన అభినందనలు తెలిపారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, నీటి పారుదల, పారిశుద్ధ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాలకు 2020-21 బడ్జెట్‌లో వ్యూహాత్మకంగా కేటాయింపులు చేశారని అన్నారు. నూతన టెక్నాలజీ ఆధారిత ఆర్థికవ్యవస్థలో కేంద్రం పాలసీ ఆహ్వానించదగిందని అన్నారు.

## బడ్జెట్‌లో కొన్ని రంగాల ఊసే లేదు

న్యూడిల్లీ: బడ్జెట్ ప్రసంగంలో తన రికార్డును తనే అధిగమించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక బడ్జెట్ 2020 లో కొన్ని ప్రధాన కీలక రంగాలకు తీరని నిరాశే మిగిల్చారు. ముఖ్యంగా జీఎస్‌టీ భారం, అమ్మకాలు లేక విల విల్లాడుతున్న ఆటోమొబైల్ కంపెనీ పునరుజ్జీవనానికి సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదు. ఆయా కంపెనీలకు ఎలాంటి ఊరట కల్పించకపోవడం తీరని నిరాశ మిగిల్చిందని పలువురు ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. అలాగే టెలికం కంపెనీల గురించి కూడా ఎలాంటి ప్రతిపాదనలు లేవంటూ సంబంధిత వర్గాలు పెదవి విరుస్తున్నాయి. అంతేకాదు ఆర్థిక రంగానికి ఎంతో కీలకమైన రియల్ ఎస్టేట్‌రంగ ప్రస్తావన లేకపోవడం గమనార్హం. దీనిపై పలువురు ఎనలిస్టులు నిరాశ వ్యక్తం చేశారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2020 బడ్జెట్‌లో పన్ను ఉపశమనం, ఆర్థిక ఏకీకరణ, గ్రామీణ డిమాండ్ పుంజుకునే చర్యలు, సరసమైన గృహాలపై దృష్టి పెట్టడం, ఆటో రంగానికి ప్రోత్సాహం, మౌలిక సదుపాయాల వృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందనే భారీ అంచనాలు పెట్టుకున్నారు.

ఈ విషయంలో తీవ్ర నిరాశ ఎదురు కావడంతో స్టాక్‌మార్కెట్లో ఈ రంగ షేర్లు భారీ నష్టాలను మూట గట్టుకున్నాయి.



### 3న సీఎం వైఎస్ జగన్ రాక

**శారదాపీఠం వార్షికోత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల మూడో తేదీన నగరానికి రాను తరువాయి 2లో..






## ఏవోబీలో మావోల డంప్ స్వాధీనం



విజయనగరం: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విజయనగరం జిల్లా పాచిపెంట మండలం పరిధిలోని బంగారుగుడ్డి అటవీ ప్రాంతమైన ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పాచిపెంట పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. స్లర్రీ స్టిక్స్ -52, నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్స్- 98, పెద్ద గన్స్ -5, 303 రౌండ్స్ -20, దేశవాళీ డబుల్ బేరల్ తుపాకీల్లో వినియోగించే ఖాళీ కేప్స్-6 స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు దళాలపై దాడులు నిర్వహించేందుకు గాను మూడు, నాలుగేళ్ల క్రితం దాచి పెట్టి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.




## ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

**20వ వార్డులో లబ్దిదారుల ఇంటి వద్ద ఫించన్లు అందజేసిన జిల్లా కలెక్టర్, జివియంసి ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్**

విశాఖ సిటీ: ఈ నెల ఒకటవ తేది నుంచి ప్రతిష్టాత్మకంగా వార్డు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేపట్టిన సంక్షేమ ఫించన్లను జివిఎంసి పరిధిలోని 20వ వార్డులో గల వెంకటేశ్వరనగర్ నందు జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన, విశాఖ జాయింట్ కలెక్టర్-2 వేణుగోపాలరెడ్డి తో కలసి జిల్లా కలెక్టరు వి.వినయచంద్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.

ఈ సందర్భంగా ఫించను దారులైన రామానాయుడు వృద్ధాప్యపు ఫించను, జ్యోతి అనే మహిళకు వితంతు తరువాయి 2లో..



## విఎంఆర్డిఏ అదనపు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డా.మనజీర్ జిలానీ సామూన్



విశాఖపట్నం : విఎంఆర్డిఏ అదనపు కమిషనర్ గా డా.మనజీర్ జిలానీ సామూన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. వారి సతీమణి, జీవీఎంసీ అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా తో కలసి మర్యాదపూర్వకంగా విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావును కలిశారు. పుష్ప గుచ్ఛాలతో వారికి మెట్రోపాలిటన్ కమిషనర్ అభినందించి స్వాగతం పలికారు. అనంతరం సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరి ప్రసాద్, ఇతర అధికారులంతా శుభాకాంక్షలు తెలిపారు. 2012 ఐ.ఏ.ఎస్. బ్యాచ్ కు ఎంపికైన నాగాలాండ్ కేడర్కు చెందిన జిలానీ సామూన్ అంతర కేడర్ బదిలీల ద్వారా ఆంధ్ర కు కేటాయించబడి విఎంఆర్డిఏ లో అదనపు కమిషనర్ గా పోస్టింగ్ ను పొందారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ అధికారులనుద్దేశించి స్నేహపూర్వకంగా అందరం కలిసి పనిచే ద్దామని, సమిష్టిగా, సమన్వయం తో పని చేస్తూ సంస్థ అభ్యున్నతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## ఇంటింటికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమం



కొయ్యూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలో రాజేంద్ర పాలెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేశారు. రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన గుత్తుల లక్ష్మి కి ఎంపీడీవో మేరీ రోస్ చేతుల మీదుగా అందజేశారు. ప్రస్తుతం పంచాయతీ పరిధిలో వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఎంపీడీవో తెలిపారు. మండల కేంద్రంలో పంచాయతీ పరిధి గ్రామాలలో వాలంటరీ పింఛన్లను ఇంటికి వచ్చి ఇస్తుండడంతో పెన్షన్ దారులు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఆఫీసుల చుట్టూ గతంలో తిరిగే వారమని, ఇప్పుడు నేరుగా ముఖ్యమంత్రి దయవల్ల ఇంటికి వచ్చి పింఛను ఇస్తుండడంతో వృద్ధులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రామ గోవిందు, సచివాలయం విద్యా సంక్షేమ సహాయకులు రాజబాబు, తో పాటు రాజేంద్రపాలెం వాలంటరీ లు పీట పెంటయ్య, లోతా రాజబాబు, ఈరోజు రామలక్ష్మి, ఈరోజు ధనలక్ష్మి, కా మోజు భూలక్ష్మి, నర్సి సత్యవేణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లింగాపురం గ్రామంలో పొలం బడి

కోటవురట్ల : కోటవురట్ల మండలం లింగాపురం గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది రైతులను ఎంపిక చేసి వారికి వ్యవసాయంలో ఖర్చును తగ్గించి ఆదాయం పెంచుకునే విధంగా పొలంబడి కార్యక్రమంలో సూచనలు చేశారు. ఎంఇఒ సత్యనారాయణ పొలంబడి యొక్క ఆవశ్యకత వివరించారు.

## లబ్ధిదారులకు ఇంటింటికీ పింఛన్లు పంపిణీ



గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటా పింఛన్లు పంపిణీ కార్యక్రమం శనివారం ప్రారంభమైనది. ఇందులో భాగంగా జీవీఎంసీ 51 వ వార్డ్ లో ఇంటి వద్దే పింఛన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వైయస్సార్ యువనేత తిప్పల దేవన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేద ,బలహీన ,బడుగు వర్గాల ప్రజలకు అందేలా గ్రామ వాలంటీర్లను. వార్డు, గ్రామ సచివాలయ లను ఏర్పాటు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పథకాలను ప్రవేశ పెడుతున్నారని చెప్పారు. ఇప్పటివరకూ ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో మన యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చారన్నారు.ఇందులో భాగంగా ఇంటింటా పింఛన్ల కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 51 వ వార్డ్ వైయస్సార్ సిపి అధ్యక్షులు మొలిచిన్న 52 వ వార్డు అధ్యక్షులు నారాయణ మూర్తి, మంత్రి శంకర్ నారాయణ ,నక్క వెంకటరమణ ,మార్టుపూడి పరదేశి, ధర్మాల శ్రీను, వి. త్రినాధ్ యాదవ్, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

**53వ వార్డులో.....** జీవీఎంసీ 53 వ వార్డ్ వడ్లపూడి లో ఇంటింటా పింఛన్లు కార్యక్రమంలో భాగంగా జోన్- 5ఏ పి డి రజిని కుమారి పాల్గొని లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజిని కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటింటా వెళ్లి వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు, కొత్తగా మంజూరైన పెన్షన్ ,పాత పెన్షన్ దారులకు ఈ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడ్డ గోవింద్ , వెంకటరమణ,డి దానప్ప, సంతోష్ , సన్యాసిరావు, గాలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### టెన్నికోయిట్ పోటీలలో విజయం సాధించిన గోపాలకృష్ణ



భీమునిపట్నం: జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే మండల్ స్థాయి క్రీడోత్సవం లో జిల్లాపరిషత్ హైస్కూల్ లక్ష్మీపురం విద్యార్థి ఎల్. గోపాలకృష్ణ టెన్నికోయిట్ పోటీలలో సన్ స్కూల్ విద్యార్థి పై విజయం సాధించి మొదటి స్థానం సంపాదించాడు. శనివారం పాండ్రంగి లో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాస్ మండల విద్యా శాఖాధికారి సమక్షంలో ట్రోఫీ బహూకరణ జరిగింది. పాఠశాల హెడ్ మాస్టర్ పైడినాయుడు, హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ లలిత్ కుమార్, మరియు స్టాఫ్ విద్యార్థిని అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

ఫించను పంపిణీ చేసి ఫించనుదార్లతో ముచ్చటిస్తూ, ఇకముందు ఫించన్లు ఇంటివద్దకే వచ్చి పంపిణీ చేస్తారని చెప్పగా లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

వెంకటేశ్వరనగర్ నివాసులతో ముచ్చటిస్తూ వీధిలోగల పౌరసేవలైన మంచినీటి సరఫరా, వీధిదీపాలు మొదలగు వాటి గూర్చి అడిగి తెలుసుకున్నారు. అమృత్ పథకంలో పైపులైన్లు వేయడానికి త్రవ్విన రోడ్లుకు మరమ్మత్తులు త్వరలో చేపడతారని జిల్లాకలెక్టరు మరియు జివిఎంసి కమిషనర్ ప్రజలకు హామి ఇచ్చారు. 20వ వార్డు నందు వెంకటేశ్వరనగర్ లోగల వార్డు సచివాలయమును పరిశీలించెను. సచివాలయమునకు ఒక వైపు ఖాళీగా ఉన్న స్థలంలో ప్రహారి గోడ నిర్మించాలని జిల్లా కలెక్టరు వారు కమిషనర్ కు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారుల జాబితాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమములో జివిఎంసి యుసిడి పథకసంచాలకులు వై.శ్రీనివాసరావు, జోన్-3 ఎ.పి.డి నాగమణి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి ఎన్.సంధ్య, వార్డు కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎన్.రత్నం, వాలంటీర్లు రమణమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

### వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటివద్దకే పింఛను

కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగన్నర లక్షల మందికి 99 కోట్ల రూపాయలను పింఛన్లగా వాలంటీర్లు అందిస్తున్నారు.ఇంటింటికీ ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి విశాఖ జిల్లాలో 20 వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారు. విశాఖ సిటీ, రూరల్, ఏజెన్సీ ప్రాంతాలకి పర్యవేక్షకులగా ఐఎఎస్ అధికారులను ఏర్పాటు చేసి కలెక్టర్ వినయ్ చంద్ పర్యవేక్షిస్తున్నారు. ఇంటి వద్దకే ఫించన్లు అందిస్తుండటంపై లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణా జిల్లాలో ఇంటివద్దకే పెన్షన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. నూజివీడు పురపాలక సంఘం 30 వార్డుల్లో 4046 మందికి ఇంటివద్దకే వెళ్లి వలంటీర్లు పెన్షన్లు అందజేశారు. పెన్షన్లు అందజేసే విధానాన్ని నూజివీడు మున్సిపల్ కమిషనర్ వాసుబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

గుడివాడ నియోజకవర్గంలో ఇంటి వద్దకే పెన్షన్ పథకం ప్రారంభమైంది. గ్రామ, వార్డు వలంటీర్లు తమకు అందజేసిన స్మార్ట్ ఫోన్ల ద్వారా లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్నారు.

మచిలీపట్నం టౌన్‌తో పాటు రూరల్‌లలోనూ వలంటీర్లు ఇంటి వద్దకే పెన్షన్ పథకాన్ని ప్రారంభించారు.

కైకలూరు నియోజకవర్గంలో మండవల్లి , ముదినేపల్లి ,కలిదిండి, కైకలూరు మండలాల్లో ఇంటి వద్దకే పెన్షన్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే దూల నాగేశ్వరావు ప్రారంభించారు.

తూర్పు గోదావరి.. జిల్లాలోని కొత్తపేట ,రావులపాలెం, ర్యాలి, ఆలమూరులో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటివద్దకే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. అమలాపురం నియోజకవర్గంలో ఇంటింటికి పింఛన్ల పంపిణీని మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్రానికి ఇది నిరుపయోగం

మంచి పరిణామం. వ్యవసాయ కేటాయింపుల్లో ఏపీకి రావాల్సిన వాటాను కచ్చితంగా ఇవ్వాలి. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. ఆ విధానంలో స్పష్టత లేదు. పోలవరం ప్రాజెక్ట్ త్వరితగతిన నిధులు కేటాయించాలి. అలాగే రాష్ట్రానికి, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలి. నిధుల కేటాయింపుల్లో ఏపీకి కేంద్రం మొండి చేయి చూపించింది. పక్షపాత ధోరణితో రాష్ట్రాన్ని వివపక్షతతో చూడటం మంచిది కాదు. ఏపీలో వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపులు లేవు. ఏపీకి ఒక్క రైల్వే ప్రాజెక్ట్ కూడా ఇవ్వలేదు. ప్రత్యేక హోదాతో పాటు కీలక అంశాలను ప్రస్తావించలేదు. ఆన్‌లైన్‌లో విద్య పై జీఎస్టీ 18% చాలా ఎక్కువ. మౌలిక వసతులకు బడ్జెట్ ఎలా సమకూరుస్తారనే దానిపై వివరణ ఇవ్వాలి. ఏపీకి ఒక కొత్త రైలు ప్రాజెక్టు కూడా ఇచ్చినట్లు మాకు సమాచారం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ పోర్టులను అభివృద్ధికి సరిపడ నిధులు ఇవ్వాలి. అని విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు.

### ఏపీకి కేంద్రం మొండిచేయి

ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.

### 3న సీఎం వైఎస్ జగన్ రాక

శారదాపీఠం వార్షికోత్సవాల్లో ఆయన పాల్గొంటారని పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మూడో తేదీ ఉదయం 9 గంటలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి 9.20కి చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో బయలుదేరి 10.10 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. రోడ్డు మార్గంలో విమానాశ్రయం నుంచి బయలుదేరి 10.40 గంటలకు చినముషిడివాడలోని శారదా పీఠానికి చేరుకుంటారు. 12.30 గంటల వరకు వార్షిక మహోత్సవ ముగింపు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతర శారదాపీఠం నుంచి 12.50కి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఒంటిగంటకు విమానంలో బయలుదేరి 1.40కి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి 2.10 గంటలకు తాడేపల్లిలోని స్వగృహానికి చేరుకుంటారని పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

## బడ్జెట్‌లోని ముఖ్యాంశాలు..

**ధరలు పెరిగేవి..**

ఫర్నీచర్, చెప్పులు
ఎక్సైజ్ డ్యూటీ పెంపుతో సిగరేట్లు, పొగాకు ఉత్పత్తుల ధరలు
వైద్య పరికరాలపై ఐదు శాతం సెస్
ఆటో మొబైల్ విడిభాగాలకు పెరిగిన కస్టమ్స్ సుంకం

**ధరలు తగ్గేవి..**

విదేశాల నుంచి దిగుమతి చేసుకునే న్యూస్ ప్రింట్‌కు పన్ను తగ్గింపు
ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్ల విడిభాగాలకు పన్ను తగ్గింపు
ప్లాస్టిక్ ఆధారిత ముడిసరుకుపై కస్టమ్స్ పన్ను తగ్గింపు
టెక్స్‌టైల్ సెక్టార్‌పై ప్రస్తుతమున్న యాంటీ డంపింగ్ డ్యూటీ రద్దు
పాన్, ఆధార్‌తో లావాదేవీలు జరిపితే ఒక శాతం పన్ను
పాన్, ఆధార్ లేకుండా లావాదేవీలు జరిపితే ఐదుశాతం పన్ను
ఆదాయపన్ను శ్లాబ్‌లు నాలుగు నుంచి ఏడుకు పెంపు
రూ లక్ష కోట్ల వరకూ జీఎస్టీ ప్రయోజనాలు సామాన్యులకు మళ్లింపు
రైతు సంక్షేమానికి 16 కార్యాచరణ ప్రణాళికలు
100 కరువు జిల్లాలకు తాగునీరు అందించే పథకాలు
తొలి ప్రాధాన్యం : వ్యవసాయం, సాగునీరు, గ్రామీణాభివృద్ధి
ద్వితీయ ప్రాధాన్యం : ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీరు
మూడో ప్రాధాన్యం : విద్య, చిన్నారుల సంక్షేమం

## బ్యాంకు ఉద్యోగుల ఐక్య వేదిక (యు.ఎఫ్.బి.యు.)



విశాఖపట్నం : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు.ఎఫ్.బి.యు) పిలుపుమేరకు (జనవరి 31 మరియు ఫిబ్రవరి 1) రెండు రోజుల సమ్మెలో భాగంగా నేడు విశాఖపట్నం జి.వి.ఎం.సి. దగ్గర మహాత్మా గాంధీ విగ్రహం సమీపంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

సమ్మె రెండవరోజు ఫిబ్రవరి1వ తేదీన విశాఖపట్నం నగరంలోని వివిధ ప్రభుత్వ రంగ, ప్రైవేటు రంగ, సహకార గ్రామీణ బ్యాంక్ శాఖలకు చెందిన 2361 మందికి పైగా ఉద్యోగులు మరియు అధికారులు పాల్గొని జి.వి.ఎం.సి. దగ్గర మహాత్మా గాంధీ విగ్రహం సమీపంలో సమావేశమయి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సుమారు రెండు గంటలు సెంట్రల్ పార్క్ చుట్టూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ ర్యాలీలో వారియొక్క డిమాండ్లు : నూతన పెన్షన్ పెంచాలని, బ్యాంకు అధికార్లకు నిర్దిష్ట పనిగంటలుండాలని, కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, డిజిటల్ సేవలు, ప్రత్యేక ఏ.పి.పి.లు వేల సంఖ్యలో ఏటిఎమ్‌ల ద్వారా సేవలందిస్తుండడం వలన వారానికి 5 రోజుల పనిదినాలను కల్పించాలని, అన్ని శాఖలలో ఒకే పనివేళలు కల్పించాలని, కుటుంబ పెన్షన్ మెరుగుదల, స్పెషల్ ఎలవెన్స్‌ను బేసిక్‌లో కలపాలని న్యాయమైన డిమాండ్లతో ఐ.బి.ఎ./ గవర్నమెంట్‌కి వ్యతిరేకంగా ఉద్యోగులు అధికార్లు నినాదాలు చేసారు.

ఈ డిమాండ్లను యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ నాయకులు కేంద్ర ఆర్థిక మంత్రి, న్యూఢిల్లీ వారికి సంబోధించిన మెమోరాండంను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అందజేసారు.

ఈ విషయంలో పైన పేర్కొన్న తొమ్మిది కార్మిక సంఘాల నాయకులు మరియు సభ్యులు నగరంలోని ఇతర కార్మిక సంఘాలకు చెందిన నాయకులు పాల్గొని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు.ఎఫ్.బి.యు) కన్వీనర్ సి.బి.డి.సుందర్, ఎ.సుష్మ, జి.ఎస్.చంద్రశేఖర్, ఎ.యుగంధర్, ఆర్.వి.రవికుమార్, ఎం.ఎస్.భాస్కర్, పి.ఆర్.ఎన్.ప్రసాద్, ఆర్.వసంతరావు, ఎమ్.ఎన్.గిరి, శ్రీనివాస్, పి.మంగపతి, బి.కృష్ణమోహన్, సి.హెచ్.శ్రీనివాస్, టి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

## రేషన్ డిపో ఆకస్మిక తనిఖీ



నర్సీపట్నం : కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నర్సీపట్నం తహశీల్దార్ ఎం.ఎ.శ్రీనివాస్ నర్సీపట్నం కాపువీధిలో గల రేషన్ డిపో3ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీ చేశామన్నారు. తనిఖీలో స్టాక్ నిల్వలు సరిగ్గా ఉన్నాయన్నారు. నివేదికను కలెక్టర్‌కు పంపిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో విజయకుమార్, రామకృష్ణ, ఆర్ఐ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే పింఛన్లు అందజేత

కోటవురట్ల : వైయస్సార్ పింఛన్ కానుక నేరుగా వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటికే వచ్చి అందజేస్తారని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. శనివారం కైలాసపట్నం గ్రామంలో పింఛన్ పంపిణీ ప్రక్రియను ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరాజు మాట్లాడుతూ గతంలోలా పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సిన పని లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటింటికి పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావు, వైసిపి నాయకులు కిల్లాడ శ్రీను, పెన్నాడ రాంబాబు, అనపర్తి వరహాలు, చామంతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరమండల్ సంస్థలో ప్రమాదం

### కాంట్రాక్టు కార్మికుని దుర్మరణం



మృతుడు శ్రీనుబాబు (ఫైల్‌పోటో)

సింథియా/ములగాడ: పారిశ్రామికప్రాంతం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థలో శనివారం జిప్సం లోడ్ చేస్తుండగా జరిగిన ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడుగా విధులు నిర్వహిస్తున్న గుంట్ల శ్రీనుబాబు(47) దుర్మరణం చెందాడు. తోటి కార్మికులు, సంస్థ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

కంచరపాలెం ప్రాంతానికి చెందిన గుంట్ల శ్రీనుబాబు కోరమండల్ సంస్థలో ఒక ప్రవేటు కాంట్రాక్టు స్టెమ్ లాజిస్టిక్, బ్లు రిడ్జ్‌లో జిప్సం విభాగంలో లోడర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే శనివారం యదావిధిగా శ్రీనుబాబు జిప్సం లోడ్ చేస్తుండగా బ్యాలెన్స్ తప్పి లోడర్ పక్కకు పడిపోవడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. దీంతో తోటికార్మికులు, అధికారులు వైద్యం నిమిత్తం ప్రవేటు ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు కె.జి.హెచ్‌కు తరలించారు. అక్కడ వైద్యులు మరణించినట్లు తెలిపారని కోరమండల్ సంస్థ అధికారులు తెలిపారు. ప్రమాదంలో మరణించిన శ్రీనుబాబు సంస్థలోని స్టెమ్ లాజిస్టిక్, బ్లు రిడ్జ్ సంస్థలలో కాంట్రాక్ట్ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పదవీ విరమణ సత్కారం

**అభినందించిన రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్**



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా విభాగం అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎన్.వి.వి.ఎస్.ఎస్ మార్కండేయులును ఏయూ ఉద్యోగ సంఘం ఘనంగా సత్కరించింది. ఏయూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఏయూఇయూ అద్యక్షుడు డాక్టర్ జి.రవికుమార్‌లు పుష్పగుచ్ఛం అందజేసి మార్కండేయులను సత్కరించారు. పదవీవిరమణ అనంతర జీవనం ఆనందకరంగా సాగాలని ఆకాంక్షించారు.

# మెకానికల్ విభాగాధిపతిగా వెంకట సుబ్బయ్య

**అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి**



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ఆచార్య కె.వెంకట సుబ్బయ్య నియమితులయ్యారు. శనివారం మద్యాహ్నం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో వెంకట సుబ్బయ్యకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విభాగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ది చేయాలని సూచించారు. విద్యార్థి కేంద్రంగా పనిచేయాలన్నారు. విద్యార్థులకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యల రహితంగా, విద్యార్థి హితంగా విభాగాన్ని నిలపాలన్నారు.

## బాలామృతం సద్వినియోగం చేసుకోవాలి

గొలుగొండ : బాలామృతంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమాచార హక్కు చట్టం కార్యదర్శి జక్కు నరసింహమూర్తి అన్నారు. మండలంలో జోగంపేట, పేట మాలపల్లి కేంద్రాలతో పాటు పలు అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం వైయస్సార్ పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

# బియ్యం కార్డు గోడ పత్రికను విడుదల చేసిన జెసి శివశంకర్



విశాఖపట్నం: శనివారం సంయుక్త కలెక్టర్ ఎల్ శివ శంకర్ తన కార్యాలయంలో బియ్యం కార్డు గోడ పత్రిక పోస్టర్ విడుదల చేశారు. బియ్యం కార్డు ప్రయోజనాలు నాడు-నేడు, కార్డు పొందుటకు కావలసిన అర్హతలు, అర్హుల జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకునే విధానము మొదలైనవి పోస్టర్ నందు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సరఫరా అధికారి( పట్టణ) నిర్మల భాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి (గ్రామీణ) శివ ప్రసాద్, ప్రొఫెసర్ తండ్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కె.ఎస్.మోహన్‌కుమార్ మృతి కార్మికోద్యమాన్ని తీరని లోటు



విశాఖపట్నం : ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి డా॥ కె.ఎస్.మోహన్‌కుమార్ శుక్రవారం అకాల మరణం పొందారు. ఆయన తండ్రి కమ్యూనిస్టు పార్టీ పక్షాన రాజమండ్రి లోక్‌సభ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. మోహన్ కుమార్ డాక్టర్‌గా షిప్‌యార్డులో దీర్ఘకాలం ఉద్యోగం చేసారు.

ఆ వృత్తిలోనే ఉంటూ ఐఎన్‌టియుసి నాయకునిగా షిప్‌యార్డు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారు. కార్మికులు, కష్టజీవుల కోసం తుదిశ్వాస విడిచే వరకు పోరాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిలపక్షకార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్వహించారు.

ఆయన బౌతికకాయాన్ని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గునాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ సందర్శించి వారికి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

# దివ్యాంగులకు... ఉపకరణాలు అందజేత

- వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్
- ద్రోణంరాజు శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా.. పలు సేవా కార్యక్రమాలు
- ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ తనయుడు మక్సూద్ అహ్మద్...



విశాఖ సిటీ: ద్రోణంరాజు శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా... ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ తనయుడు మక్సూద్ అహ్మద్ సహకారంతో విశాఖ, వన్‌టౌన్, వివేకానంద అనాధ ఆశ్రమం దివ్యాంగులకు వీల్ చైర్లు, స్టాండలు, వాకింగ్ స్టిక్‌లు అందజేశారు. చిన్న వయసులోనే దివ్యాంగుల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్న మక్సూద్ అహ్మద్‌ను, ద్రోణంరాజు శ్రీనివాస్ అభినందించారు. సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, దూడ రాజు, సోంబాబు, దొడ్డ సత్తిబాబు, పోలవరపు అప్పలకొండ, ఉమ్మడి ఎల్లాజీ పాల్గొన్నారు.

# గీతం వైద్య కళాశాలకు స్టాన్‌ఫర్డ్ వర్సిటీ సహకారం



సాగర్‌నగర్ : వైద్య రంగంలో జరుగుతున్న పరిశోధనలలో పరస్పర సహకారానికి గాను గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. జిమ్‌సర్ వైద్య కళాశాలలో శనివారం స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం (యుఎస్‌ఏ) స్కూల్ ఆఫ్ మెడిసిన్ వాస్క్యులర్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కార్తిక్ మిక్కినేని ప్రత్యేక ప్రసంగం సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ పాల్గొన్నారు. గీతం వైద్య కళాశాల అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను నెలకొల్పడానికి ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతోందని ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు తెలిపారు.

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం వైద్య నిపుణుడు డాక్టర్ కార్తిక్ మిక్కినేని వాస్క్యులర్ సర్జరీ పాత్‌టు ద ఫ్యూచర్ అనే అంశంపై వైద్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలోని వారు సైతం ఎప్పటకప్పుడు నూతన అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా వృత్తిలో రాణించి అత్యుత్తమ వైద్య సేవలను అందించ గలుగుతారని పేర్కొన్నారు. జిమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మేటిగా విశాఖ వ్యాలీ స్కూల్

**- పాఠశాల అభివృద్ధికి సత్వర చర్యలు - పాఠ్యాంశాల బోధనకు ప్రణాళికలు**

**- బోధనా సిబ్బంది పై ఒత్తిడి తగ్గించే చర్యలు**

**- జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్**



విశాఖపట్నం : ప్రతిష్టాత్మకమైన విశాఖ వ్యాలీ స్కూల్ అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అందుకు తగిన చర్యలను ప్రణాళికా యుతంగా చేపట్టాలని పాఠశాల కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. శనివారం లో తన ఛాంబర్ లోనిర్వహించిన పాఠశాల గవర్నర్స్ బోర్డ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వి ఎం ఆర్ డి ఏ ప్రణాళికలో భాగంగా పాఠశాల భవనాలలో కొంత భాగం కోల్పోతున్న నందున యుద్ధ ప్రాతిపదికన భవన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలన్నారు. ఈ నిర్మాణాలు, మరమ్మతులు రూ. కోటి 61 లక్షల 50 వేల తో సర్వ శిక్ష అభియాన్ ఇంజనీరింగ్ విభాగం చేపడుతుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి వారి నివేదికను అనుసరించి బోధన సిబ్బంది పై ఒత్తిడి తగ్గిస్తూ మరింత ప్రతిభావంతంగా విద్యా బోధనకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే కొత్తగా ఉపాధ్యాయులను నియమించుకోవచ్చు అన్నారు. పాఠశాల జమా ఖర్చులను పక్కాగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల రవాణాకు అధునాతనమైన బస్సులను, ఆధునిక వసతులు కంప్యూటర్లు తరగతి గదుల తో పాటు మరుగుదొడ్లను కూడా ఆధునీకరించి చాలన్నారు. విద్యాభ్యాసం లోనే కాకుండా క్రీడలు ఇతర రంగాలలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విశాఖ వ్యాలీ స్కూల్ అంటే ఒక మోడల్ స్కూల్ గా రూపొందించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ లు ఎల్ .శివ శంకర్, ఎన్. వేణుగోపాల్ రెడ్డి, జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన, కరస్పాండెంట్ ప్రొఫెసర్ కె.తిమ్మారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బి. లింగేశ్వర రెడ్డి, జోనల్ కమిషనర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎస్ వల్లీష్ నాధ్, ఆర్టీవో పూర్ణచంద్ర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింగ రావు, డి ఎస్ వర్మ, ఎస్ విజయ్ కుమార్, ఆర్కిటెక్ట్ కే. హర్ష తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న పలువురు వైసీపీ నాయకులు



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని దేవాదాయ శాఖ మంత్రి వెళ్ళంపల్లి శ్రీనివాస రావు విజయవాడ ఎమ్ ఎల్ ఏ మల్లాది విష్ణు తదితరులుశనివారం నాడు దర్శించుకున్నారు చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా . అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు.

అలయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు. వీరి వెంట వంశీ కృష్ణ శ్రీనివాస్ 72 వ వార్డు వైసీపీ నాయకులు నడింపల్లి రామరాజ కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు కర్రి సత్తిబాబు లంక సత్తిబాబు దాసరి కనకరాజు నక్కా ఆనంద్ శ్రీనివాస్ వర్మ నందకిషోర్ మంథా కాళీబాబు ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

# యువతులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

**ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి**



నర్సీపట్నం : మహిళలు ఆత్మస్థైర్యంత ముందుకు వెళ్లాలని ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి అన్నారు. శనివారం స్థానిక బిఆర్ కాలేజీలో వైయస్సార్ కిశోర్ వికాసరా3పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ యువతులు మనోధైర్యంతో నడుచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై అప్రమత్తంగా ఉండి వాటిని దైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం దిశ చట్టాన్ని రూపొందించిందన్నారు. దీనిపై అందరూ అవగాహన ఉండాలన్నారు. అనంతరం పౌష్టికాహారం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భాస్కరకుమారి, ఎన్జీవో సూర్యరత్నం, మహిళా పోలీసులు, కళాశాల లెక్చలర్లు పాల్గొన్నారు.

# నోటికేన్సర్ పై గీతం దంత వైద్య కళాశాల శిబిరం

సాగర్‌నగర్ : ప్రపంచ కేన్సర్ దినం సందర్భంగా గీతం దంతవైద్య కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4వ తేదీ వరకు నోటి కేన్సర్ పరిక్షా శిభిరాన్ని రుషికొండ లోని గీతం దంతవైద్యకళాశాల ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధర ప్రసాద్ తెలిపారు. ఈ ఉచిత నోటి పరీక్షా శిభిరంలో నోటి అల్సర్‌తో పాటు వివిధ కేన్సర్ సంబంధ పరీక్షలు జరపడంతో పాటు రోగులకు సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. సకాలంలో వైద్య పరీక్షల ద్వారా ప్రాధమిక దశలోనే నోటి కేన్సర్ నియంత్రణకు చికిత్స అందించ వచ్చునన్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రికి దంత వైద్య పరీక్షలతో పాటు వివిధ నోటి సంబంధ సమస్యలతో వస్తున్న వారిలో 60 శాతం మందిలో కేన్సర్ దారితీయడానికి గల లక్షణాలు గుర్తించామన్నారు.

అడ్డపుగాకు, ఖైని, గుట్కా వంటి పదార్ధాలతో పాటు అధికంగా మసాలా వాడే వారిలో ఈ లక్షణాలు అధికంగా ఉన్నాయన్నారు.

## నేడు కరోనా వ్యాధి నిరోధక హెూమియో మందులు పంపిణీ

భీమునిపట్నం. స్థానిక ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కరోనా వ్యాధినిరోధక హెూమియో మందులు డాక్టర్ ఆనంద్ కుమార్ పింగళి ఆధ్వర్యంలో భీమిలి తగరపువలస ప్రాంతాలలో భీమిలిలో 10 నుంచి 11 తగరపలస లో 11నుంచి12వరకు ఉచితంగా అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.

## పాఠశాలలో సూర్యనమస్కారాలు

కోటవురట్ల : రథసప్తమి సందర్భంగా పాముల వాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి.అచ్యుతరావు 400 మంది విద్యార్థుల చేత సూర్య నమస్కారాలు చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవికుమార్ మాట్లాడుతూ ఈ సూర్య నమస్కారాలు చేయడం వలన మానవ శరీరంలో తొమ్మిది వ్యవస్థల సామర్ధ్యం పెరిగి అద్భుతశక్తి, ఆరోగ్యం సొంతమౌతుందన్నారు.


**ఉత్తర రైల్వే**

**సవరణ**

**టెండరు ప్రకటన నెం.13/2019-20/ఎస్/నెం. 08 తేది : 15.11.2019**

**విషయం** : ఎల్‌హెచ్‌బీ కోచ్‌ల కొరకు - సెకండరీ వర్టికల్ డ్యాంపర్

**రిఫరెన్స్**: ప్రకటన నెం. 07193459. గడువు తేది : 31-01-2020

గడువు తేదీ మరియు ఇతర నిబంధనలుపై టెండరు మార్పులు కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.inలో చూడవచ్చును. మిగతా తదితర నియమ నిబంధనలులో ఏ మార్పు లేదు.

నెంబరు. **07193459/P07**, తేదీ : 30.01.2029 **338/20**

**వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు**

# విజయభాను సంపాదకీయం

## అసహనం

ఆస్ట్రేలియా మొదలుకొని యూరప్ వరకు అన్ని ప్రాంతాలలోని మిత్రదేశాలు ట్రంప్ విధానాల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నాయి. ఇక తన ప్రత్యర్థిని ఇరుకునపెట్టేందుకు ఉక్రేన్ అధ్యక్షుడితో జరిపిన సంభాషణ ఆయనను నైతికంగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో తాను పాలస్తీనా సమస్య పరిష్కారానికి పూనుకున్నట్టు కనిపించాలని ఈ పథకాన్ని ముందుకుతెచ్చారు. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నేతాన్యహు గత రెండు ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన బలం సాధించలేకపోయారు. దీనికితోడు అవినీతి ఆరోపణల్లో పీకల్లోతు కూరుకుపోయారు. పశ్చిమాసియా శాంతి పథకం పేరిట అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదన పాలస్తీనాకు న్యాయం చేయకపోగా, ఇజ్రాయెల్ దురాక్రమణను మరింత స్థిరపరిచేదిగా ఉండటం ఆశ్చర్యకరం. దీనిని శాంతి పథకం అనే కంటే ఇజ్రాయెల్‌కు మద్దతు పథకం అనడం సబబుగా ఉంటుంది. పాలస్తీనా సమస్య ఎంతో కాలంగా రగులుతున్నది. ఇజ్రాయెల్, పాలస్తీనా వర్గాలకు ఎవరి వాదనలు వారికి ఉన్నాయి. అయితే ఇజ్రాయెల్ వాదనలన్నిటికీ మద్దతు ఇస్తూ పాలస్తీనా వారు అంగీకరించాలని కోరడం బెదిరింపులకు పాల్పడటమే అవుతుంది. అమెరికా- ఇజ్రాయెల్ సంఘటన బలమైనది కావడం, పాలస్తీనా పోరాటానికి మద్దతు ఇచ్చే దేశాలు బలమైనవి లేకపోవడం వల్ల ఇరు పక్షాల మధ్య అసమపోరు సాగుతున్నది. పాలస్తీనా బలహీనపక్షం అయినంత మాత్రాన తమ ఆధిపత్యాన్ని ఏకపక్షంగా రుద్దడం అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధం, నీతి బాహ్యం. ట్రంప్ శాంతి పథకాన్ని ప్రకటిస్తున్నప్పుడు ఆయన పక్కనే ఇజ్రాయెల్ ప్రధాని నేతాన్యహు కూడా ఉన్నారు. ఈ పథకాన్ని ప్రకటించే ముందు పాలస్తీనా వర్గాల ఆమోదం కూడా పొందలేదు. ట్రంప్ ఇటీవల జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించినప్పుడే పాలస్తీనా వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా మధ్యవర్తిత్వం నెరిపే పరిస్థితి లేకుండాపోయింది. అందువల్ల పాలస్తీనా వర్గాలు అమెరికా చర్చల్లో పాల్గొనే సూచనలు కూడా లేవు. ఈ నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ నాయకులు శాంతి పథకం పేర తమ అనుకూల పథకాన్ని ప్రకటించడం వల్ల ఫలితం ఏమీ ఉండదు. దీనివల్ల పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలున్నాయి. ప్రపంచంలోని మూడు ప్రధాన మతాలకు అత్యంత పవిత్రమైనదిగా గుర్తింపు పొందిన జెరూసలేంపై వివాదం జటిలమైనది. పాలస్తీనా వాదనను పక్కకు పెట్టి ఈ నగరాన్ని ఇజ్రాయెల్‌కు ఇవ్వాలనేది ట్రంప్ పథకంలో ప్రధానాంశం. అంతర్జాతీయ నియమాలకు విరుద్ధంగా ఇజ్రాయెల్ ఎంతో కాలంగా వెస్ట్‌బ్యాంక్‌లో యూదులను స్థిరపరుస్తున్నది. ఇప్పటివరకు అరువై వేల మంది యూదులను అక్కడ స్థిరపరిచిందని అంచనా. ఈ యూదు ఆవాసాలకు అంతర్జాతీయ ఆమోదం లేదు. ట్రంప్ పథకం ప్రకారం ఈ స్థిరపరిచిన ప్రాంతాలు ఇజ్రాయెల్ సార్వభౌమత్వంలోకి పోతాయి. వెస్ట్‌బ్యాంక్‌లోని దాదాపు మూడోవంతు ప్రాంతాన్ని ఇజ్రాయెల్‌కు అప్పగించినట్టవుతుంది. జోర్డాన్ లోయ ప్రాంతం కూడా అధికారికంగా ఇజ్రాయెల్‌కు దత్తమవుతుంది. కాందీశీకులుగా ఉన్న పాలస్తీనా వారు తిరిగిరావడానికి అవకాశం లేదు. ట్రంప్ పథకం ఇజ్రాయెల్‌కు వాదనలను ఆమోదించడంతో పాటు, పాలస్తీనా వారిపై అవమానకర షరతులు విధిస్తున్నది. ఇక ముందు అంతర్జాతీయ వేదికలపై ఇజ్రాయెల్ ఆక్రమణలను లేవనెత్తవద్దు. ఇజ్రాయెల్‌పై పోరా టం సాగిస్తున్న హమాస్ వంటి మిలిటెంట్ సంస్థలను అణిచివేసే బాధ్యత పాలస్తీనా నాయకత్వంపైనే ఉంటుంది. ట్రంప్ పథకం మూలంగా రెం డుపక్షాలూ కనీసం చర్చించే స్థాయి కూడా లేకుండాపోయింది. అరబ్బుల పక్షం బలహీనంగా ఉన్నంతమాత్రాన ఇంత అవమానకర షరతులు పెట్టడం ప్రమాదకరమని చరిత్రను పరిశీలిస్తే తెలుస్తుంది. మొదటి ప్రపంచయుద్ధంలో ఓడిపోయిన తర్వాత జర్మనీపై పెట్టిన షరతులు వారిని తీవ్ర అవమానానికి గురిచేయడం వల్ల హిట్లర్ అవతరణకు దారితీసింది. పశ్చిమాసియా ఇప్పటికే అనేక పోరాటాలతో అట్టుడికిపోతున్నది. అమెరికా పెద్దరికం వహించదలిస్తే శాంతి స్థాపించే మార్గాలను అన్వేషించాలే కానీ, ఇటువంటి అవమానకర ప్రతిపాదనలు ముందుకు తేవడం తగదు. ఈ శాంతి పథకం కొత్తగా సాధించేది ఏమీ లేనప్పుడు దీనిని ఎందుకు ముందుకుతెచ్చారనేది ఆసక్తిదాయకం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నేతాన్యహు ఇరువురూ రాజకీయంగా విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ట్రంప్ అభిశంసనపై సాగుతున్న విచారణ మూలంగా ఆయన ప్రతిష్ఠ పూర్తిగా దిగజారిపోయింది. దేశీయంగా, అంతర్జాతీయంగా ఆయన విధానాలు వ్యతిరేక ఫలితాలను ఇచ్చాయి. చైనాతో వాణిజ్య కలహం తనకు గట్టి నాయకుడిగా పేరు తెచ్చిపెడుతుందని ఆయన భావించారు. కానీ ఈ కలహం ముదిరితే రెండు దేశాలకూ నష్టదాయకమనే అభిప్రాయం వ్యాపారవర్గాలలో వ్యక్తమవుతున్నది.

## విజయసాయిరెడ్డిపై అవాస్తవ ఆరోపణలు



మద్దిలపాలెం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు శ్రీ విజయ సాయి రెడ్డి గారిపై అక్కసు వెల్లగక్కుతు రోత రాతలు రాసే పచ్చ పత్రికలను, వారు వండి వారుస్తున్న తప్పుడు వార్తా కథనాలను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ తీవ్రంగా ఖండించారు. శనివారం ఉదయం విశాఖపట్నం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విజయసాయి రెడ్డి విశాఖలో చేపట్టినటువంటి సమీక్షలకు సంబంధించి అవాస్తవాలను, ఆరోపణలను గుప్పిస్తూ తప్పుడు వార్తలు రాశారని అసలు విజయసాయి రెడ్డి గురించి రాధాకృష్ణకు ఏం తెలుసు అని ప్రశ్నించారు. విజయసాయి రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత కూడా రాధాకృష్ణకు లేదని దుయ్యబట్టారు. విజయసాయి రెడ్డి కేవలం రాజ్యసభ సభ్యులు మాత్రమే కాదని 22 మంది లోక్ సభ సభ్యులు, 2 రాజ్యసభ సభ్యులు ఉన్నటువంటి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి, క్యాబినెట్ హోదా కలిగినటువంటి వ్యక్తి, పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ చైర్పర్సన్, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్, విశాఖ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం వ్యవహారాల ఇన్చార్జి మరీ ముఖ్యంగా విశాఖపట్నాన్ని నోడల్ జిల్లాగా ఎంచుకుని గత నాలుగేళ్లుగా ఆయన రాజ్యసభ నిధులను అన్ని కూడా విశాఖపట్నంలోనే వెచ్చిస్తున్నటు వంటి నాయకుడు, ఆరు పదుల వయసులో మండుటెండలు లెక్కచేయకుండా సుమారు 200 కిలోమీటర్లు విశాఖలో పాదయాత్ర చేసిన నాయకుడు ఇవన్నీ రాధాకృష్ణ తెలీదా అని ప్రశ్నించారు. ఇటు పార్టీలోనూ అటు ప్రభుత్వంలోనూ అలానే జిల్లాకు సంబంధించి అన్ని అర్హతలతోనే సమీక్ష సమావేశాలలో పాల్గొన్నారని తెలియజేశారు. కేవలం ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్నటువంటి విశాఖపట్నాన్ని పరిపాలన రాజధానిగా జగన్మోహన్ రెడ్డి చేయడాన్ని చూసి ఓర్వలేక రాధాకృష్ణ ఉత్తరాంధ్ర ప్రాంతం మీద మరీ ముఖ్యంగా విశాఖపట్నం మీద అదేవిధంగా విజయసాయి రెడ్డి మీద ద్వేషంతో అదేపనిగా తప్పుడు కథనాలు రాయడం దుర్మార్గమని చెప్పుకొచ్చారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కుర్చీలో ఒక సామాన్య శాసనసభ్యుడు బాలకృష్ణ కూర్చున్నప్పుడు నోరుమెదపని రాధాకృష్ణకు, అలాగే చేతగాని నాయకుడైన లోకేష్ ని దొడ్డిదారిన మంత్రిని చేసి షాడో ముఖ్యమంత్రిగా ఆయనతో వ్యవహారం నడిపిన రోజుల్లో నోరుమెదపని రాధాకృష్ణ ఇప్పుడు చట్టబద్ధంగా అన్ని అర్హతలతో విజయసాయి రెడ్డి వ్యవహరిస్తుంటే మాత్రం అక్కసు వెల్లగక్కుతున్నారు తప్పుడు కథనాలు రాస్తున్నారని ఈ రాతలను ఖండిస్తున్నాం అని తెలియజేశారు.

## పవన్ విజయ్ లకు కన్నీటి వీడ్కోలు



గాజువాక: ద్వి చక్రవాహనం ప్రమాదంలో దుర్మరణం చెందిన కర్రి పవన్ ,గాదం విజయ్ ల మృతదేహాలకు శనివారం ఆగనంపూడి స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. వారికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, గ్రామవాసులు కన్నీటి వీడ్కోలు పలికారు. కర్రివానిపాలెం నకు చెందిన కర్రీ పవన్ ,కొండయ్య వలస ప్రాంతానికి చెందిన గాదం విజయ్ లు శుక్రవారం ఆగనంపూడి ప్రధాన రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన విషయం తెలిసిందే. కేజీహెచ్లో పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం సాయంత్రం అగనంపూడి స్మశానంలో పానుపు చేయడం జరిగినది. భర్త పోయి, చేతికందని పిల్లలు ప్రమాదంలో మరణించడంతో ఆ తల్లులు రోదనను చూసి అగనంపూడి ప్రాంతం విషాదంతమైంది. యువకులు, ప్రజలు ,మహిళలు వచ్చి కన్నీళ్లు పెట్టుకుని వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, జనసేన నాయకులు దుల్ల రామునాయుడు, టిడిపి నాయకులు నెల్లి శ్రీనివాసరావు ,వైయస్ఆర్ సీపీ నాయకులు బలిరెడ్డి శ్రీను, బిజెపి నాయకులు కోసూరు తాతారావు, స్థానిక యువకులు వసంత ,అచ్యుత్ ,నాగేంద్ర ,సునీల్, మింది కనకారావు ,కోట రాము, మృతులకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ప్రభుత్వం పేదవారైనా ఈ రెండు కుటుంబాలని ఆదుకోవాలని కోరారు.

## ఇంటి వద్దకే పెన్షన్ అందజేత



సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ! శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటి వద్దకే పెన్షన్ మరియు కొంత పెన్షన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 34వార్డు వాసుదేవ నగర్లో పెన్షనర్లకు డబ్బులు అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ శ్రీ కె.కె.రాజు గారు శ్రీ కె.కె.రాజు గారు మాట్లాడుతూ కొంతమందికి టెక్నికల్ ప్రొబ్లమ్స్ వల్ల పెన్షన్ రానివారికి కలెక్టర్ గారితో మాట్లాడి వీలైనంత తొందరలో మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జివిఎంసి జోన్-4, కమిషనర్ సింహాచలం , అధికారులు, 34వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకు పెన్షన్లు పంపిణీ ప్రారంభం



పరవాడ: రాష్ట్రప్రభుత్వము ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటివద్దకేపెన్షన్లు కార్యక్రమం పరవాడ మండలము మెత్తము శనివారము ప్రారంభమైంది. వాలెంటర్లీ ,గ్రామకార్యదర్శిలు కలిసి వృద్దాప్య, వితంతువు ,వికలాంగుల పెన్షన్లును పంపిణీ చేసారు. ఈకార్యక్రమాన్ని స్పెషల్ అఫీసర్ కోటేశ్వరావు,ఎమ్ డిఒ కరుణా కుమారి, పంచాయితీ విస్తరణాఅదికారణి పద్మజ తదితరులు పరిశీలించారు.

## పరవాడలో నూతన పించన్లు పంపిణీ

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్ హాజరు



పరవాడ : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో వైఎస్సార్ పించన్ కానుక లోబాగంగానూతనంగా మంజూరు కాబడిన పింఛన్లు శనివారము పంపిణీ చేసారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరై అయనచేతులుమీదగా పంపిణీ చేశారు. అనంతరము అయన మాట్లడుతూ రాష్ట్రఅభివృద్ధి వైసిపితోనే సాద్యపడతుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్ట అధ్యక్షులు సిరిపురుపు అప్పలనాయుడు , పరవాడ ఎమ్ పిడిఒ కరుణా కుమారి , ఇఒఅర్ డి పద్మజ, ప్రభుత్వ అధికారులు, మండల యూత్ ప్రెసిడెంట్ పేదిశెట్టి శేఖర్ , రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి గెడ్డం ఉమ ,జిల్లా యువజన విభాగం కార్యదర్శి పైల నరేష్, బొద్దపు చిన్నారావు, చెల్లా కనకరవు,పైలహరేష్ , గొర్లి ఎరుకు నాయుడు , వెన్నలసన్యాశిరావు, వెన్నెల అప్పారావు, మెడిశెట్టి వెంకటరావు, గొర్లి గోపి, పైల అప్పలనాయుడు, బోండా కనకరవు, చేపల మసేను, కుంద్రాపు సీతారామయ్య, పల్లా గోవింద్, బంధం నాగేష్, కావలి అప్పలరాజు, డెక్క శ్రీనివాసరావు, బండారు రాజశేఖర్, పల్లా అప్పారావు, కోరుకొండ వెంకట రమణ, ఒమ్మి అర్జున్ ,కావలివాసు,మడక సూరిబాబు, మడక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్యుపంక్చర్, ఆయుర్వేద హాస్పిటల్‌ని ప్రారంభిస్తున్న సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 27వవార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్





విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కెఎన్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు, ఎస్‌కె.సలీం, దేవ, నీలబాబు, బంగారమ్మ, ఊర్వశి తదితరులు

## ఫలించిన విశాఖ ఎంపీ ఎంవివి ప్రయత్నం

- భారతదేశానికి చేరుకోనున్న 58 మంది తెలుగు విద్యార్థులు
- ప్రత్యేక విమానంలో ఢిల్లీ, అక్కడ నుంచి హర్యానాలో మనేసర్ కు ప్రయాణం
- రెండు వారాలపాటు ఆర్మీ క్యాంపులో ప్రత్యేక వైద్య పరీక్షలు - తరువాత స్వస్థలాలకు చేరిక
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న తల్లిదండ్రులు



విశాఖపట్నం : విశాఖ ఎంపీ ఎంవీవీ సత్య నారాయణ గారి కృషి ఫలించింది.చైనా లో ఉహాన్ పట్టణం లో చిక్కుకున్న 58 మంది తెలుగు వారిని తిరిగి స్వదేశానికి రప్పించాలని చేసిన ప్రయత్నం సఫలీకృత మయ్యింది.కరోనా వైరస్ ప్రభావంతో అక్కడ ఇబ్బంది ప డ ు త ు న్నా ర ని కేంద్రమంత్రిత్వ శాఖ మంత్రికి లేఖ రాయడంతో తక్షణ స్పందన లభించింది. వెనువెంటనే ప్రత్యేక ఎయిర్ ఇండియా విమానం లో వారిని తీసుకుని వచ్చే0దుకు ఏర్పాట్లు చేసింది. ఈ 58 మందితో కలిపి మొత్తం 315 మంది ఇండియా కు బయలుదేరారు.త్వరలో వారివారి స్వస్థలాలకు చేరుకోనున్నారు.ఈ క్రమంలో వారితల్లిదండ్రులు ఎంపీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ జ్ఞాన్ 2020 సాంకేతిక సదస్సు ముగింపు



భీమునిపట్నం : ఇంజనీరింగ్ కళాశాలలో ఇలాంటి జాతీయస్థాయి సదస్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం పెరుగుతుందని మరియు వివిధ కళాశాలలు నుండి వచ్చిన విద్యార్థులు తమ ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి ఉపయోగపడుతుంది అని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.రామలింగ రాజు తెలిపారు అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రెండు రోజుల జాతీయ జ్ఞాన్ 2020 సాంకేతిక సదస్సు ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ముందుకు సాగడానికి కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు మరియు ప్రతి మూడు సంవత్సరాలకు సిలబస్ మారుస్తున్నట్లు తెలిపారు. ముఖ్య ఉపాన్యాసులుగా డాక్టర్ హఫీజ్ భాష మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం చదవకుండా ఉద్యోగాలు స ృష్టించే విధంగా తయారవ్వాలని తెలియజేశారు. గౌరవ అతిథిగా హాజరైన బీ వ్యూహాత్మక నిర్వహణ సంస్థ వైస్ ప్రెసిడెంట్ బి.మురళి మనోహర్ మాట్లాడుతూ మనకు అవసరాలకు అనుగుణంగా వస్తువులను తయారుచేయడానికి మన దేశాన్ని అనువైన ప్రదేశంగా చేసుకోవాలని తెలిపారు కళాశాల చైర్మన్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు స ృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు విద్యార్థులు తమ నైపుణ్యాన్ని అభివ ృద్ధి చేసుకొని దేశాభివ ృద్ధికి పాటుపడాలని తెలిపారు ఈ ముగింపు కార్యక్రమంలో సందీప్ కార్యదర్శి ఎం ప్రియాంక ఎండి శ్రావణ్ కుమార్ ప్రిన్సిపాల్ ఎస్ వి ఎస్ గణేష్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాఘవరావు కళాశాల వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# చెరకు పేమెంట్లు చెల్లించండి

నాతవరం : గత ఏడాది చెరకు పేమెంట్లు ఇవ్వలేదు. కనీసం ఈ ఏడాది చెరకు పేమెంట్లయినా తాండవ సుగర్ ఫ్యాక్టరీ వారు చెల్లించాలని మండలంలోని రైతులు కోరుతున్నారు. గత ఏడాది మండలంలోని గుమ్మిడిగొండ, గునుపూడి చెరకు కాటా పరిధిలో చెరకు సరఫరా చేసిన రైతులకు నేటికీ వారు పేమెంట్లు చెల్లించ లేదు. అయితే ఈ ఏడాది చెరకు సరఫరా చేసిన 15 రోజులకొకసారి చెరకు పేమెంట్లు చెల్లిస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు తెలిపిందన్నారు. ఈ ఏడాది చెరకు సరఫరా చేసి నెల రోజులు దాటిపోతున్నా పేమెంట్లు మాత్రం చెల్లించలేదన్నారు. గత ఏడాది కూలీలకు అప్పులు చేసి ఇచ్చామని ఈ ఏడాది కూలీలకు వడ్డీలకు అప్పులు తెచ్చి చెల్లిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది చెరకు పేమెంట్లను చోడవరం సుగర్ ఫ్యాక్టరీ వారు రైతులకు ఇస్తున్నారని తాండవ సుగర్ ఫ్యాక్టరీ వారు పేమెంట్లు చెల్లించలేదని వీరు చెబుతున్నారు.

## తిరుపతిలో బైక్ రెంటల్ సేవలు ప్రారంభించిన రాయల్ బ్రదర్స్

తిరుపతి : బైక్ రెంటల్ సర్వీసెస్ సంస్థ 'రాయల్ బ్రదర్స్' తిరుపతిలో తన సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. స్వల్పకాలికంగా, దీర్ఘకాలికంగా చౌకైన, సౌకర్యవంతమైన రెంటల్ సర్వీసులను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా రాయల్‌బ్రదర్స్ పేర్కొన్నది. పర్యాటకులకు, భక్తులకు, కళాశాల విద్యార్థులకు, ఫస్ట్‌టైం రైడర్లకు, కుటుంబ సభ్యులకు, ప్రయాణికులకు ఈ సౌకర్యం అందుబాటులో వుంటుందని తెలిపింది. బైక్‌ల రేంజ్‌లను బట్టి రెంటల్ ఛార్జీలు వినియోగదారులకు అందుబాటులో వుంటాయి. టూ టైర్, త్రీ టైర్ నగరాల పరిధిలో రవాణా, మొబిలిటీ సర్వీసులకు డిమాండ్ ఉన్నదని రాయల్ బ్రదర్స్ సహ వ్యవస్థాపకులు అభిషేక్ చంద్రశేఖర్, ఆకాశ్ ఎస్.కుల్‌దీప్ పురోహిత్ విశ్వసించారు. రెండు నిముషాల్లో బైక్ బుకింగ్, తిరుపతిలోని అరుణా హాస్పిటల్ వెనుక పీకే లే అవుట్, టాటా నగర్ బస్టాప్‌కు సమీపాన గల స్టోర్‌కు విచ్చేయండి. ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు సేవలు లభ్యం. సంస్థ కస్టమర్ సర్వీస్ హెల్ప్ లైన్ నెంబర్ 9019595595 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి గానీ, వెబ్‌సైట్‌ను సందర్శించి గానీ రెంటల్ సర్వీసులు పొందవచ్చు.

## ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టే చర్యలేవి : టిఎస్సార్

విశాఖపట్నం : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ ఆర్థికవృద్ధి రేటును పెంపొందించే దిశగా ఎటువంటి చర్యలు లేవు. దేశ ఆర్థిక వ్యవస్థ తిరోగమన దిశలో పయనిస్తున్న తరుణంలో గాడిన పెట్టే ప్రయత్నాలు బడ్జెట్‌లో కనిపించలేదు. ఆర్థిక మాంధ్యం తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం అవుతున్న పరిస్థితుల్లో భరోసా కల్పించే నిర్ణయాలు బడ్జెట్‌లో పెద్దగా కనిపించలేదు. బడ్జెట్ ప్రస్తావనంలో స్పష్టత కరువైంది. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామనే స్వాంతన పూర్వక ప్రకటనలు లేవు.

## అటవీభూముల సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని వినతి

కోటవురట్ల : అటవీ భూములు సాగు చేసుకుంటున్న సాగు దారులకు పట్టాలు మంజూరు చేయాలని కైలాసపట్నం గిరిజనులు అధికారులను వేడుకుంటున్నారు. గత 25 సంవత్సరాల నుండి అటవీ భూముల్లో జీడిమామిడి మొక్కలు పెంచుకొని జీవనోపాధి పొందుతున్నామన్నారు. అయితే సాగుదారులకు రెవెన్యూ అధికారులు గుర్తించి తమకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సాగుదారులపై రాజకీయ ఒత్తిడి కారణంగా అనేక మందిపై ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసులు నమోదు చేస్తు న్నారని పేర్కొన్నారు. అధికారులు విచారణ చేసి అర్హులైన సాగు దారులకు పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## మరిడమ్మ అమ్మవారి దేవాలయంలో
### క్షీరన్న ప్రసాదమునకు భక్తులు బియ్యం, ఆవుపాలు వితరణ



పెద్దాపురం : శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవాలయం నందు మాఘమాసం భానువారం సందర్భంగా సూర్యనారాయణ మూర్తిని ప్రసన్నం చేసు కొనుటకు ఆదిత్య హృదయ పారాయణం 12 మార్లు పఠనం, తద్వారా ఆయువు ఆరోగ్య వృద్ధి కొరకు, సూర్య నారాయణ మూర్తికి క్షిరాన్నా ప్రసాదం తయారునకు పై కార్యక్రమంలో పాల్గొను వారు విధిగా దోసిడి బియ్యం తీసు కొని వచ్చినచో క్షీరన్న ప్రసా దం తయారీకి ఉపయోగించి భక్తులు వితరణ చేయబడును. భక్తులు ఆవు పాలు తీసుకొను వచ్చు వారు ముందుగా హాజరుకావలెను.

## కేథరిన్ లో నేడు రేపు
# సైన్స్ ఫెయిర్

భీమునిపట్నం : అకాల వర్షం కారణంగా ఈనెల 1,2 తేదీలలో జరగవలసిన కేథరిన్ విద్యా సంస్థల సైన్స్ ఫెయిర్ 2,3 వ తేదీలకు వాయిదా వేయడం జరిగిందని కేథరిన్ విద్యా సంస్థల అధినేత అలీవర్ రాయ్ చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు ప్రారంభోత్సవం ఇస్రో శాస్త్రవేత్త వర్రపసాద్ సందేశం అనంతరం ప్రదర్శనలు తిలకించుట, 3వ తేదీన ఉదయం 9 నుండి సా 4 వరకు ఇతర స్కూల్ పిల్లల ప్రదర్శన తిలకించవచ్చని అన్నారు. ఉదయం 10 గంటలకు ఇంటర్ స్కూల్ క్విజ్, 11 గంటలకు మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఉంటుందని అన్నారు.

## రైతులందరూ ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకించాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



సబ్బవరం : ప్రభుత్వ అధికారులు ఏసైన్డ్ భూములు, ప్రభుత్వానివి ప్రభుత్వం తీసుకుంటుందని, రైతులందరూ ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించాలని సబ్బవరం మండలం లోని అసకపల్లి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ను సిపిఎం ఆధ్వర్యంలో వ్యతిరేకిస్తూ మన భూములను రక్షించుకుందాం అని వాల్. పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గండి నాయన బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి వాల్ పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా గండి నాయన బాబు మాట్లాడుతూ ప్రభుత్వ అధి కారులు ఎసైన్డ్ భూములు ప్రభుత్వాన్ని వి ప్రభుత్వం తీసుకుంటుందని దీనిని వ్యతిరేకిస్తూ డిమాండ్ చేశారు హైకోర్టు ఏడుగురు జడ్జి ఇచ్చిన తీర్పు అనుగుణంగా రైతులు సాగులో ఉన్న భూములను, రైతులకు రైతులకు బతకడానికి ఇచ్చిన భూములు, తిరిగి తీసుకోవడం చట్ట వ్యతిరేకమని డిమాండ్ చేశారు. జిరాయితీ డి ఫామ్, అక్రమ భూములు అన్ని హక్కులు రైతుకి ఉంటుందని హైకోర్టు తీర్పు ను అమలు చేయమని ప్రభుత్వాన్ని కోరారు, జి ఓ 72 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించిన వైసీపీ పార్టీ ప్రస్తుతం అమలు చేయడం గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏంటని డిమాండ్ చేశారు.

జిల్లాలో పెద్దలు ఆక్రమించిన వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకొని పేదలకు పట్టాలు పంపిణీ చేయ వలసిన ప్రభు త్వం ఆ పని చేయకపోగా పేదల భూములను లాక్కోం టోంది అని డిమాండ్ చేశారు. రైతులందరూ ల్యాండ్ పూలింగ్ వ్యతి రేకించాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి, సిపిఎం నాయకులు ఎం. గౌరీష్, చంటి,ముఠా కలాసీల అధ్యక్షుడు బర్ల రమణ పాల్గొన్నారు.


**రేషన్‌కార్డు పడిపోయింది**

**యానాం ఓల్డ్ రాజీవ్ నగర్‌కు చెందిన ఆకుల సత్యవతి, ఆకుల మీరయ్య భార్య (లేటు) 000228 పడిపోయినది. జనవరి 24వ తేదీన ఓల్డ్ రాజీవ్ నగర్ ఇంటివద్ద నుండి ఆఫీసు పని నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము**

**ఆకుల సత్యవతి**
**ఆకుల మీరయ్య భార్య (లేటు)**
**డోర్ నెం. 7-11-004**
**ఓల్డ్ రాజీవ్‌నగర్**
**యానాం**
**సెల్ నెం : 9542092153**



**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 271/ 2019**

**Between:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Vizag Branch, Visakhapatnam ... Disputant**
**And**
**Sri. Vadamodhula Durga & Others ...Opponents**
**OP-4 : Saripilli Prasad, S/o. Late Nageswara Rao, Hindu, Aged 47 years, R/o. D.No.9-13-51/1, New Resapuvanipalem, Near Bullayya College, Visakhapatnam.**
**OP-5 : Matta Bhaskara Rao, S/o.Krishnamma, Hindu, Aged 46 years, R/o.D.No.57-14-6/1, Subhash Nagar, Kancharapalem, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputanthas instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this pu lication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram,Visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **24-02-2020 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 24-02-2020**

**Sri. A.VENKATESWARA RAO**
**& Sri. P.SATYANARAYANA,**
**Advocates**
**Visakhapatnam.**



**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 91 / 2019**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**MVP Vizag Branch, Visakhapatnam ...Disputant**
**AND**
**Sri. Y.Nagaraju & Others ...Opponents**
**OP-2 : Erra Srinivasa Rao, S/o. Kondala Rao(Late), Hindu, Aged 44 years, R/o.D.No.40-28-110/1, BNITN Colony, Dharma Nagar Opposite,Thatichetlapalem, Visakhapatnam-530004.**
**OP-4 : Sukka Purijagannadham, S/o. Ramulu (Late), Hindu, Aged 46 years, R/o. Near Sriram Temple, Thummikalaplli (Village), Kothavalasa (Mandal), Vizianagaram (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, Vuda Complex, Siripuram,Visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **24-02-2020 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 24-02-2020**

**Sri. A.VENKATESWARA RAO**
**& Sri. P.SATYANARAYANA,**
**Advocates,**
**Visakhapatnam.**


# అత్యంత వైభవంగా రథసప్తమి మహోత్సవము



విశాఖపట్నం : అల్లిపురం వెంకటేశ్వరమెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీ సూర్య నారాయణ స్వామి వారి సన్నిధిలో రథసప్తమి మహోత్సవమును శ్రీ వైఖానస ఆగమ సాంప్ర దాయంలో అత్యంత వైభవంగా నిర్వహించి నాము. మంగళధ్వని, వేదమంత్ర పఠనముల మధ్య ఆలయ అర్చకులు పి.కేశవా చార్యులు, పి.రంగనాధాచార్యులు సాంప్ర దాయ రీతిలో ఉషాచాయాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి అభి షేకములు, పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించి సర్వాంగ సుందరంగ అలంకరించి దూప దీప నెవేధ్యములు, దివ్య హారతి, మంత్ర పుష్ప ములు సమర్పించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఉషాచాయాదేవి సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్త యల్లపు హరి కృష్ణ, ఆలయ ప్రతినిధి యల్లపు హేమంత్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ అర్చకులు పి.కేశవాచార్యులు, పి. రంగనాధాచా ర్యులు, పరిసర ప్రాంత వాసులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారిని దర్శించు కునేందుకు ఉదయం నుండే భక్తులు బారులు తీరారు.

# శ్రీ లలితాదేవికి కుంకుమార్చనలు

విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయరీతిలోశ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకు మార్చనలు ఘనంగా నిర్వహిస్తున్నాము. వైదిక ఆగమ సాంప్ర దాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ లలితా పరా భట్టారికా అమ్మవారికి శాస్త్రోక్తంగా కుంకుమార్చనలు నిర్వహి స్తున్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించి శ్రీ లలితా సహస్రనామాన్ని సామూహికంగా ముక్తకంఠంతో పారా యణం చేస్తున్నారు. ప్రముఖ వేదపండితులు చిర్రావూరి శ్రీరామశర్మ శ్రీ లలితా వైభవంపై ప్రవచనం చేసి లలిత అమ్మవారి యొక్క అవతార విశిష్టతను తెలిపారు. తదుపరి పుల్లాభట్ల ఈశ్వ రమ్మ బృందం భక్తి సంకీర్తన నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి దూప, దీప, నైవేద్యములు, మంగళహారతి, మంత్ర పుష్ప ములు భక్తితో సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్య క్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వర రావు, ఉపాధ్యక్షులు పి.జగన్ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్. ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

## తొలగించిన పింఛన్లు, రేషన్ కార్డుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి



అఖిలపక్ష నాయకులు మొస్యా, దొన్ను

అనంతగిరి : తొలగించిన పింఛన్లు రేషన్ కార్డులు పునరుద్ధ రించాలని కోరుతూ అఖిల పక్షం ఆధ్వర్యంలో టోకురు సచి వాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె, మొస్య, టిడిపి నాయకులు సమర్డి దొన్ను, మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం తప్పుడు సర్వే చేసి పింఛన్లు రేషన్ కార్డులు తొలగిస్తున్నా రని వారు తెలిపారు. రావాలి జగన్ కావాలి జగన్ అనేవారికి పెన్షన్లు, తీసేసిన రేషన్ కార్డులు తొలిగించి గిరిజనులు బ్రతుకు లను చీకటి చేస్తు న్నారని వారు అన్నారు టోకురు పంచాయతీ లోనే 55 మందికి రేషన్ కార్డులు 16 మందికి పింఛన్లు తొలగించారని తెలిపారు వెంటనే ప్రభుత్వం స్పందించి తొలగించిన పింఛన్లు రేషన్ కార్డులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పింఛన్ రేషన్ కార్డు లబ్ధిదారులు, యూత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నసమారాధన



పెద్దాపురం : రథసప్తమి సందర్భంగా శనివారం పెద బ్రహ్మ దేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి మరియు పెద్దాపురం యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దాపురం పాండవులు మెట్ట మీద గల శ్రీ సూర్య నారాయణ మూర్తి దేవస్థానం వద్ద మహా అన్నదాన కార్యక్రమం . ఉ.10-30 నుండి 3-00గం.ల వరకు భక్తులకు అన్నదానం చేశారు.మహాఅన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్రకార్మికసంఘ నాయకులు దవులూరి సుబ్బారావు, పెద్దాపురం డి.ఎస్.పి.ఎ.శ్రీనివాసరావు, ప్రారంభించారు.సుమారు 5000మంది పైగా పాల్గొన్న ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు అనుముల సత్యనారాయణ, పంచగట్ల సత్యనారాయణ,సభ్యులు జి.ప్రకాశరావు, పప్పల శ్రీనివాస్, ఆచంట సత్యనారాయణ,నువ్వుల బాబ్జి, తోటకూర సూర్య ప్రకాశరావు, ఎస్.నాగార్జున,పంచగట్ల శ్రీను, నలజాని గోవిందు తదితరులు సేవలందించారు.పెద్దాపురం ఎస్.ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సహాయసహకారాలు అందించారు.

## భీమిలీ టెలికం ఉద్యోగుల
# స్వచ్ఛంద ఉద్యోగ విరమణ



భీమునిపట్నం : భీమిలి,ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన భీమిలీ టెలికం ఎక్స్ఛేంజి పరిధిలో పనిచేస్తున్న పదహారు మంది టెలికం ఉద్యోగులు శుక్రవారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు.ఈ సందర్భంగా భీమిలి లోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో సామూహిక ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి భీమిలి సబ్ డివిజనల్ ఇంజనీర్ బి.నాగరాజు అధ్యక్షత వహించారు. కొన్నేళ్లుగా అంతా కలసి మెలసి ఉన్న వారు ఒక్కసారిగా దూరమవుతుండటం మిగిలిన వారికి కంట తడి పెట్టించింది. ప్రస్తుత సబ్ డివిజనల్ ఇంజనీర్ అవసరాల శ్రీనివాసరావు, జూనియర్ ఇంజ నీర్ బి.నర్సింగరావు , ఆఫీస్ సూపరింటెండెంట్ ఎల్.వి. నర్సింగరావు, తదితర 16 మందికి ఒకేసారి సత్కరించారు. తాము ఉద్యోగ విరమణ చేసినా సంస్థకి తమవంతు సహాయం చేయడానికి వెనుకాడమని అన్నారు.

ఎప్పుడు ఏ అవసరం వచ్చినా .క్రొత్తగా వచ్చిన సిబ్బందికి తమ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇన్నాళ్ళుగా.పని చేసిన సంస్థను విడిచి వెళ్ళడం ఎంతో బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్. ఎల్ డి.ఈ కె.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రధసప్తమి వేడుకలు



శ్రీకాకుళం: శ్రీ సూర్యనారాయణ స్వామి జయంతి సందర్భంగా శుక్రవారం రాత్రి అరసవెల్లిలో రధసప్తమి వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. వేద మంత్రాలు, వేద పండితులు వేద మంత్రోచ్చారణలు, మంగళధ్వనులతో ప్రత్యేక పూజులుతో ఆదిత్యుని క్షీరాభిషేకం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ జె. నివాస్, ఎస్.పి. అమ్మిరెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవావరం అర్ధరాత్రి దాటిన తరువాత ముహూర్త సమయాన విశాఖపట్నం శారదా పీఠం ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర స్వామి పాల్గొని ఆదిత్యునికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజులు చేశారు. రాష్ట్ర శాసన సభా స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, రాష్ట్ర మాజీ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ జె. నివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసన సభ్యులు రెడ్డి శాంతి, కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, మాజీ విప్ కూన రవికుమార్, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. రధసప్తమి వేడుకలు సందర్భంగా శ్రీసూర్యనారాయణ స్వామి నిజరూపాన్ని వీక్షించి దర్శించి తలించాలని ఎంతోమంది భక్తులు జిల్లా నలుమూలలనుండి తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఈవో వి. హరిసూర్యప్రకాష్, ఆర్.డి.ఓ. ఎం.వి రమణ, ఆలయ ప్రదాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సహాయ సహకారాలు అందించడంలో జనసేన ముందుంటుంది

## -జనసేన వీర మహిళ నాయకురాలు రెయ్యి రత్నం



గాజువాక : పేదలకు సహాయ సహకారాలు అందించడంలో జనసేన ముందుంటుందనిజనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు రెయ్యి రత్నం అన్నారు. జీవీఎంసీ 50వ వార్డు నేతాజీ కాలనీ లో నివాసం ఉంటున్న రాంబాయ్ అంగన్వాడీ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే గత కొంత కాలంగా వారి కుమారుడు సాయి ఊపిరితిత్తుల శ్వాస సరిగ్గా అడకపోవడం వలన హాస్పిటలో చూపించగా సుమారు 5లక్షలు వరకు వైద్యం కోసం ఖర్చు అవుతుందని భాదితులు తెలపగా విషయం తెలుసుకున్న గాజువాక 50వార్డ్ జనసేన వీరమహిళ నాయకురాలు రెయ్యి రత్నం జనసేన పార్టీ తరుపున వారికి సహాయంగా 10000 రూపాయిలు శనివారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రతిఒక్కరూ ఇతరులకు సాహయపడడం కనీస భాద్యత అని అన్నారు. పార్టీ పెద్దలతో మాట్లాడి పార్టీ తరుపున వారికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ జై కుమార్, జగదీశ్, శ్రీను, హరిబాబు, షణ్ముక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో వైభవంగా రధసప్తమి వేడుకలు





అనకాపల్లి : మండలంలో రాజుపాలెం సూర్యనారాయణస్వామి దేవస్థానంతో పాటు పలు చోట్ల శనివారం రథసప్తమి వేడుకలు కనులపండుగగా జరిగాయి. స్వామివారికి తెల్లవారుజామునుండే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో భక్తులు పొటెత్తారు. రాజుపాలెంలో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన భక్తులతో సూర్యనారాయణమూర్తి దేవస్థానం కిటకిటలాడింది. పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు దంపతులు మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి దాడి వీరభద్రరావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు, మళ్ల సురేంద్ర, గొర్లిసూరిబాబు, స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కోలాటాలు, తీన్‌మార్‌డప్పులడమాకా, చిడతలు, కోలాటము చెక్కభజనలు, బుర్రకధ, శ్రీవారి కోలాటం, చిన్నపిల్లల కోలాటం, డ్యాన్స్‌బేబి డ్యాసన్, వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. దేవాలయాన్ని పూలతో అలంకరించిన తీరు ఆకట్టుకుంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, చలువ పందిళ్లు, మజ్జిక వితరణ, త్రాగునీరు, ప్రసాద వితరణ ఎక్కడికి అక్కడ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసులు స్వయంభూగా వెలసిన రాజుపాలెం సూర్యనారాయణ స్వామి దేవాలయం ఏటా రథసప్తపి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. మాజీ మండల అధ్యక్షులు ఆలయ చైర్మన్ కొణతాల బాబూరావు నేతృత్వంలో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ వద్ద గల సూర్యనారాయణస్వామి దేవాలయంలో పాటు, గౌరీ సంఘం, కన్యకాపరమేశ్వరీ ఆలయం, భోగలింగేశ్వర ఆలయంలలో రథసప్తమి వేడుకలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున స్వామివారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవ కార్యనిర్వాహణ కమీటీ కర్రి కోటీశ్వరరావు, దేవస్థాన వైస్ చైర్మన్ గొల్లవిల్లి రామకోటీశ్వరరావు, దేవస్థాన కమిటీ కార్యదర్శి గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్, దేవస్థాన కోశాధికారి గొల్లవిల్లి నర్సింగరావు, సిదిరెడ్డి నూకరాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాబూ మెప్పుకోసం ఉత్తరాంధ్రాను తాకట్టుపెట్టిన ఘనుడు జగదీష్



అనకాపల్లి : ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్నటువంటి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం పార్టీలకు అతీతంగా జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తుంటే ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ మాత్రం కేవలం చంద్రబాబు మెప్పు కోసం 2024 లో జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్ కోసం తన సొంత ప్రయోజనాల కోసం రాజకీయ లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో జగన్‌పై విమర్శలు చేయడం తగదని, వైసీపీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు విమర్శించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడుగడుగున అడ్డుకుంటూ ఎదో గొప్ప ఘనకార్యం సాదించినట్లు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా దుయ్యపట్టారు. ఒకవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్, వెలగపూడి రామకృష్ణబాబు, పెతకంశెట్టి గణబాబులు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్వాగతిస్తూ పార్టీలతో పనిలేకుండా, మౌనం వహిం చారని, నాగజగదీష్ మాత్రం ఉత్తర కుమారులు లాగా ఎగి రెగిరి పడుతున్నారని ఆరోపిం చారు. రాష్ట్ర విభజన తర్వాత ఎప్పటికప్పుడు ఆంధ్రాకి తీవ్ర అన్యాయం జరుగుతుందని, తెలంగాణా సీమాంధ్ర ఉమ్మ డిగా ఉన్నప్పుడు అభివృద్ధి మొత్తం నాయకులు హైదరాబాద్‌మీదే పెట్టడం జరిగిందని విభజన అనంతరం మరళా ఆంధ్రాకు అన్యాయం జరిగిందన్నారు. అలాగే తమిళ తెలుగురాష్ట్రాల ఉమ్మడిగా ఉన్నప్పుడు మొత్తం అభివృద్ధి మద్రాసు నగరానికి జరిగిందని, విభజన అనంతరం తిరిగి ఆంధ్రాకు అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుకుంటున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని ఉత్తరాంధ్ర ప్రజల మనోబావాలను దెబ్బతీస్తూ ఉత్తరాంధ్ర ప్రజల దృష్టిలో ఉత్తరాంధ్ర ద్రోహిగా చరిత్రలోకి ఎక్కబోతున్నారని ఆళ్లనాగేశ్వరరావు అన్నారు.

# వృక్షా బయో మ్యాటిక్ లిక్విడ్‌ను ఆవిష్కరించిన మట్టే సత్య ప్రసాద్



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో స్ధానిక ప్రసన్న జి జెడ్ నేచురల్ ప్రొడక్ట్స్ వారి " వృక్షా బయో మ్యాటిక్ లిక్విడ్" అనే కొత్త ఉత్పత్తిని మట్టే. సత్యప్రసాద్ గారి దంపతులు మార్కెట్లోకి శనివారం విడుదల చేసినారు.ఈ సందర్భంగా మట్టే. సత్యప్రసాద్ మాట్లాడుతూ వృక్షా బయో మ్యాటిక్ లిక్విడ్ వాడకం ద్వారా పర్యావరణానికి మరియు ఆరోగ్యానికి హనిలేని ఇలాంటి సహజమైన ఉత్పత్తులు వాడకం ద్వారా నేటి సమజానికే కాకుండా భావితరాల భవిష్యత్తుకు కూడా ఎంతో మేలు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రసన్న జి జెడ్ నేచురల్ ప్రొడక్ట్స్ యజమాని అయిన దరిశిపూడి.వి.వి.భద్రరావు,శ్రీమతి సత్యవతి దంపతులు మరియు సామర్లకోట లయన్స్ క్లబ్ చైర్మెన్ చిత్తులూరి.రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చాపురం నుంచి శ్రీహరి కోట వరకు సముద్రం మీద ఇంటిగ్రేడ్ ప్రాజెక్టు కట్టాలి

భీమునిపట్నం : ఇచ్చాపురం నుంచి శ్రీహరి కోట వరకూ సముద్రం మీద ఇంటిగ్రేడ్ ప్రాజెక్ట్ పరిధి కి 927 కిలోమీటర్లు ఉంటుందని ఈ ప్రాజెక్ట్ హైవేకు రూ. 50వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. స్థానిక సాయిరాం పార్లర్ లో తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వలన ఈ ప్రాంతం టూరిజం గా అభివృద్ధి చెందు తుందని, ఇంపోర్ట్, ఎక్స్పోర్ట్స్ పెరుగుతుందనీ, దీనివలన ప్రభుత్వం నకు ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తే మంచిదని లేనిపక్షంలో నాకు అనుమతులు ఇస్తే నేను కట్టి చూపిస్తానని ఆంధ్రప్రదేశ్ సి.ఎం కు.సవాల్ విసిరారు. ఈ ప్రాజెక్ట్ వలన సముద్రం మార్గం ద్వారా కేవలం తక్కువ సమయంలో ఆయా ప్రాంతాలకు చేరుకోవచ్చని అన్నారు.

అంతేకాకుండా ప్రమా దాలకు తావు ఉండదనీ చెప్పారు. విశాఖ రాజధాని అయితే ఈప్రాంతంలో జనాభా పెరిగి అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కోవలసి వస్తోందని అన్నారు. ఇప్పుడే నీటి సమస్య ఈ ప్రాంతాల్లో ఎక్కువ ఉందనీ రాజధాని ఏర్పాటు అయితే చాలా ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు.

# పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలి

## టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు



భీమునిపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల పాత పింఛన్లు తొలగించడం వలన పేద, మధ్యతరగతి వారు తీవ్రమైన అవస్థలు పడవలసి వస్తోందని టీడీపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ లొనే నాలుగు వందలకు పైగా పింఛన్లు రద్దయినట్లు సమాచారం ఉందని వీరంతా అర్హుల జాబితాలో ఉండి, సామాజిక పింఛన్లు పొందుతున్నవారేనని వారికి న్యాయం చేయాలని భీమిలి జోనల్ కమిషనర్ సిహెచ్ గోవింద రావు కి వినతిపత్రం అందజేశారు. ఎటువంటి ఆధారాలు లేని నిరాధారమైన కారణాలు చూపించి ఫించన్లు రద్దుచేసారని దాని వలన బి.సి., ఎస్.సి., ఎస్.టి. మరియు బలహీన వర్గాలకు చెందినవారు.వారికీ పింఛన్ రాకపోవడంతో తీవ్రమైన వత్తిడికి గురౌతున్నారని, ఇంతకు ముందు పింఛన్లు పొంది తొలగించిన వారిని అధికారులు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే చేయించి మరలా ఇప్పించవలసినదిగా వినతిపత్రంలో కోరారు. ఈ విషయంలో జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

# పేదల భూములు లాక్కోవడంలో టీడీపీ బాటలో వైసీపీ




అనకాపల్లి : పేదలు సాగు చేసుకుంటున్న భూముల పై కన్ను పడిన జగన్ ప్రభుత్వం వాటిని దోచుకోవడం కోసం గత టీ డి పి మాదిరిగా ల్యాండ్ పూలింగ్ చేస్తోంది అని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్న 61 1.50 ఎకరాల భూమిని విఎమ్ఆర్ డిఎ నోటిఫికేషన్ ద్వారా లాక్కోవాలని చూస్తున్నారు అని దీని కోసం జీవో నెంబర్ 72 ను తీసుకొచ్చారు అని ఆరోపించారు.

ఇదే ల్యాండ్ పూ లింగ్ ను గతంలో వ్యతిరేకించిన జగన్ నేడు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలను ఆక్రమణ దారులు గా ముద్ర వేసి వారి నుంచి లా కోవాలని చూస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో కి వచ్చిన తర్వాత ఒక మాట మాట్లడి జగన్ ప్రజలను మోసం చేస్తున్న ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మండల పరిధిలో వివిధ గ్రామాల్లో వైసిపి నాయకులు తమ వారి అందరికీ భూములు పెంచి చూపిస్తు న్నారని అలాగే నిజమైన సాగు దారులకు తక్కువ చేసి లిస్టులో చూపించడం జరుగు తుందని ఇదే పద్దతి కొనసాగితే బాధితు లతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు సిద్ధంగా జై అనకాపల్లి సేన ఉందన్నారు.



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణనియోజకవర్గం సమన్వయకర్త మరియు వియంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ తన నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజవర్గం వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి, భారీ కేక్ కటింగ్, శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, 15వ. వార్డు. నీలపు సర్వేశ్వర రెడ్డి, 20వవార్డు. పీతల వాసు, 21వవార్డు. దశమంతు మాణిక్యాలరావు, 22వ వార్డు. నోల్లు పోతు స్వామి. 23వవార్డు.మాసి పోగు రాజు. 24వవార్డు. సంక బత్తుల సన్నాసి రావు. 25వవార్డు. సురడా తాతారావు. 26వ. వార్డు. అలుపనకనకరెడ్డి. 27వవార్డు. బత్తిన నాగరాజు. 28వవార్డు. రంది గోపి. 29వవార్డు. తోట పద్మావతి. 30వవార్డు. మూలే రామిరెడ్డి. 31వవార్డు. జుబేర్. 44వవార్డు. మైకేల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వియంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భముగా జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసినవారిలో అధ్యక్షులు వి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి గొంప చంద్రమౌళి, ఉపాధ్యక్షులు పి.యస్. ప్రసాద్, మరియు మెంబెర్ పి.వి.వి.నాగరాజు తదితరులు



వియంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా విశాఖ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ స్వయంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కిర్లంపూడి లేఔట్ లో శ్రీ శ్రీ శ్రీ లలతాంబ అమ్మవారి నూతన ధ్వజస్తంభం ఆవిష్కరణ, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ నిరుత్సాహ పరిచింది

- మంత్రి ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట : రాష్ట్ర విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్లో ఈ సారైనా సానుకూల కేటాయింపులుంటాయని ఊహించామని కానీ కేంద్రం మరోసారి మొండి చెయ్యి చూపించిందని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తన స్పందన తెలియజేస్తూ శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కాశ్మీర్ లాంటి రాష్ట్రానికి 37 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీగా ప్రకటించడాన్ని, అదే సమయంలో ఏపీ రాష్ట్రానికి ఏమి ఇవ్వకపోవడాన్ని తప్పు పట్టారు. విభజన చట్టంలో హామీగా నైనా రావాల్సిన నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపడం దారుణమని చెప్పారు. కనీసం రాష్ట్రంలో ఏదైనా కొత్త ప్రాజెక్ట్ వస్తుందని భావించామని, విశాఖ రైల్వే జోన్ పై ఈ సారి పూర్తి స్పష్టత ఇస్తారనుకున్నామని అది కూడా నెరవేరలేదన్నారు.

పోలవరం ప్రాజెక్టు, ఇంకా ఉత్తరాంధ్రలోని వెనకబడిన జిల్లాలకు కూడా బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం నిరుత్సాహాన్ని కలిగించిందన్నారు.

ఈ బడ్జెట్లో పేద, మధ్యతరగతి ప్రజలకు మంచి ఆర్థిక ప్రయోజనాలు ఒనగూరే అవకాశాలు కనిపించాయని, కొన్ని సానుకూల అంశాలు కూడా ఉన్నాయని కానీ వ్యవసాయాధారిత ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు మాత్రం బడ్జెట్ కేటాయింపులు నిరుత్సాహపరిచాయని కృష్ణదాస్ చెప్పారు.

# జీవం పోసిన కుంచె..

## ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన



మురళీనగర్ : శ్రీకృష్ణ దేవరాయుల వారి జన్మదినోత్సవాల సందర్భంగా నైస్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మురళీ నగర్ బి స్క్వేర్ ఫంక్షన్ హాల్లో చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. చిత్రకారుడు గంటా నాగేశ్వరరావు చిత్రీకరించిన తైల వర్ణ చిత్రాలతో రూపొందించిన ఎగ్జిబిషన్ ను సినీ నటుడు ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కళలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కళాకారుల కోసం 'నవ్యఆంధ్ర కళా క్షేత్రం' పేరుతో వేదిక నిర్మాణానికి కృషి చేస్తున్న నైస్ ఆర్ట్స్ నిర్వాహకులను ప్రశంసించారు. సినీ నిర్మాత నటులు యాద కుమార్ మాట్లాడుతూ కళల్ని కళాకారుల్ని ప్రోత్సహించిన కారణ జన్ముడు శ్రీకృష్ణ దేవరాయులని కొనియాడారు. చిత్ర కారుడు నాగేశ్వరరావు గంటా సభకు అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, వాకర్స్ ఇంటర్ నేషనల్ అదనపు ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి సత్యానందం, అమరావతి మురళి నగర్ కార్యదర్శి చిన రామ సూరి, ప్రముఖ రంగస్థల నటులు బివియన్ పాత్రుడు, ప్రముఖ గాయని శోభా శర్మ తదితరులు పాల్గొన్నారు. తొలుత గంటా నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు.



*విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవంలో భాగంగా 3వ రోజు కార్యక్రమం లో పాల్గొన్న వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు*

# మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ ను కలిసిన దళిత నాయకులు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక ప్రత్తిపాడు నియోజకవర్గం దళిత తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు జి.వి.హర్షకుమార్ ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ దళితులను కేసుల పేరుతో వేధిస్తోందని అన్నారు. భవిష్యత్తులో ఒక కార్యాచరణను రూపొందిస్తున్నామని త్వరలో అన్ని నియోజకవర్గాలలో పర్యటించి దళితులకు అండగా ఉంటానని తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయనను కలిసిన



వారిలో శంఖవరం మండలం దళిత నాయకులు రాజాల.చిట్టిబాబు, సరమర్ల. మధుబాబు, బత్తిన.చలం, ఆలపు. సత్తిబాబు, సరిపెల్లి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అధికారులతో ఎండిఎపై ప్రత్యేక సమావేశం



కాకినాడ : ఇవ్వొద్దు ఇంట్లో - వేద్దాం నోట్లో అనే నినాదంతో ఈనెల 10 నిర్వహించే జాతీయ బోదవ్యాధి నివారణా దినోత్సవ కార్యక్రమానికి సిబ్బందిని సమాయత్తం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.సత్యసుశీల అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం డివిజనల్ స్థాయి అధికారులు,ప్రోగ్రామ్ ఆఫీసర్కు ఎండిఎ ప్రోగ్రామ్పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అధికారులందరు వారి పరిధిలో పీహెచ్సీలు,మున్సిపాలిటీల సిబ్బందిని సమాయత్తం చేసిన అందరితో ఫైలేరియా నివారణా మాత్రలు మింగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైలేరియా వైద్యాధికారి సుమతి దేవి, ఆయా డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మృతుని బాధితులకు ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ

సబ్బవరం : సబ్బవరం మండలం లోని బోండా వానిపాలెం గ్రామానికి చెందిన కోట్ని శ్రీనివాసరావు జ్వరం కారణంగా ఇటీవల చనిపోయారు. ఆయన జాగృతిలో పొదుపు చేస్తూ కుటుంబ అవసరాల నిమిత్తం నాకు పది వేలు అప్పు తీసుకోవడం జరిగింది జాగృతి సభ్యులు అప్పుకు తగ్గ ఇన్సూరెన్స్ చేయడం జరిగింది.



ఆయన చనిపోయిన కారణంగా 20000 రూపాయలు ఇన్సూరెన్స్ క్లైమ్ రావడం జరిగింది ఆయన భార్య చంద్రికకు శనివారం జాగృతి యండి కందర్ప సుజాత, జాగృతి సంఘ సభ్యులు సమక్షంలో ఇరవై వేలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాగృతి ఎం.డి కందర్ప సుజాత మాట్లాడుతూ సంఘ సభ్యులు అయిన ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పథకంలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య, జి.ప్రసాద్, అరుణ సంఘ ప్రతినిధులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



*39వ వార్డు లో కళింగనగర్ ఇంటి వద్ద నార్త్ కన్వీనర్ కె.కె.రాజు ఆదేశాల మేరకు ఫించన్లు పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు రెయ్యి వెంకటరమణ, సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పైడి శ్రీను, సిటీ జాయింట్ సెక్రటరీ పైడి ప్రతాప్, వలుంటేర్ మొదలుగువారు పాల్గొన్నారు.*

# ఉద్యోగులకు అండగా ఉంటా

## ఆర్ అండ్ బి శాఖా మంత్రి కృష్ణదాస్



శ్రీకాకుళం : రాష్ట్రంలో ప్రజారంజక పాలనలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తో కలసి అంకిత భావంతో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. ఇటీవల మృతి చెందిన బైదలపురం పీహెచ్సి కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగి ఎన్. రవి కుమార్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం ఉదయం అందజేసిన ఆయన మాట్లాడారు. ఉద్యోగులు తమ వృత్తిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను నేరుగా సంప్రదించ వచ్చని అన్నారు. రవికుమార్ భార్యకు పింఛను, ఇళ్ళు, రుణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తమలో ఒక ఉద్యోగి కుటుంబానికి వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు రూ. 50వేలు పోగు చేసి సహాయం చేయడాన్ని చూసి తాను కూడా రూ. 10 వేలు అందజేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ చెంచయ్య, రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షుడు గొండు మురళీ, వైస్సార్ మెడికల్ హెల్త్ వర్కర్ యూనియన్ నుంచి ఐ. నారాయణ రావు, వెంకట రావు, ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల సంఘము నుంచి తిరుపతి రావు, కే. కేశవరావు, జె. కృష్ణారావు, ఎం. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు ఎటువంటి లోటు కలుగరాదు

## జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో నెలకొని ఉన్న పరిశ్రమలకు మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి లోటు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శీలానగర్ లో ఎ.8.58 సెంట్ల స్థలంలో రూ. 49 కోట్ల 75లక్షల వ్యయంతో నిర్మించే 500 పడకల ఈ.ఎస్.ఐ ఆసుపత్రి నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థానాలలో ఉన్న కంపెనీల మార్పులు ,చేర్పులు, అమ్మకాలు, కొనుగోళ్లు ప్రభుత్వ విధానాల పరంగా జరగాలన్నారు. కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ , లో వ్యర్థాల తరలింపును జీవీఎంసీ ఉచితంగా చేయాలని కోరగా, నిబంధనల ప్రకారం రుసుమ చెల్లించాలని తెలిపారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు స్థలాలు మౌలిక వసతులు కల్పించినా ఆలస్యం అవ్వడానికి గల కారణాలను విశ్లేషించి అవసరమైతే వేరొకరికి బదిలీ చేయాలని సూచించారు. ఆటోనగర్లో నీటి సరఫరా కొరకు డిపాజిట్ కట్టిన కంపెనీలకు తక్షణం నీటి సరఫరా చేయాలని జీవీఎంసీ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం అమలును గూర్చి సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు ఎల్ .శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, జివిఎంసి కమిషనర్ జి సృజన వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ పి కోటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ రామలింగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగేశ్వరరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఫ్యాక్టరీల సహాయ ఇన్స్పెక్టర్లు, దానికి ఐలా అధ్యక్ష కార్యదర్శులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు వన్నె తెచ్చిన వ్యక్తి యడ్ల గోపాలరావు

## రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : జిల్లాకు వన్నె తెచ్చిన వ్యక్తి యడ్ల గోపాలరావు అని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం స్థానిక బాపూజీ కళామందిరంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్ల గోపాలరావు సన్మాన సభకు స్పీకర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపాలరావుకి సన్మానమంటే జిల్లాలోని పౌరులందరినీ సన్మానించినట్లేనని అన్నారు. ఒక పద్మభూషణ్, మూడు పద్మశ్రీ అవార్డులు పొందిన కళామతల్లులను కన్నది మన జిల్లా అని అన్నారు. శ్రీపాద పినాకపాణికి పద్మవిభూషణ్, కరణం మల్లి, కూటికుప్పల సూర్యారావు, యడ్ల గోపాలరావుతో కలిపి మొత్తం మూడు పద్మశ్రీలను పొందడం జరిగిందన్నారు. నిద్రాణమైన జాతిని మేల్కొలిపే శక్తి కళాకారులకు మాత్రమే వుందన్నారు. రోనాల్డ్ రీగన్, ఎం.జి.ఆర్., ఎన్.టి.ఆర్. జయలలిత వంటి కళా రంగానికి చెందిన వ్యక్తులు రాజకీయరంగంలోకి అడుగుపెట్టి సమాజాన్ని చైతన్యపరచడం జరిగిందన్నారు.

సన్మానించాలని నిర్ణయించిన జిల్లా కలెక్టర్ నివాస్ ను అభినందించారు. గోపాల రావు శ్రీకాకుళం కీర్తి ప్రతిష్టలను చాటారని, రంగస్థల నటులుగా గోపాల రావు కళారంగానికి గొప్ప క ృషి చేసారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నాటక రంగంలో పద్మ శ్రీ లభించిందన్నారు. మనలో దాగివున్న శక్తిని బయటకు తీయాలని, చిన్నారులు ఏదో ఒక రంగంలో నిష్ణాతులు కావాలని హితవు పలికారు. యడ్ల గోపాల రావు ఒక గొప్ప వ్యక్తి అని, రథ సప్తమి సందర్భంగా సూర్య దేవుని కిరణాలు తాకి పద్మం వికసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి సందేశాత్మక నాటకాలను గోపాల రావు ప్రదర్శించి, ప్రేక్షకులను కట్టిపడేసేవారని, ఆయన నటించిన నాటకాలను స్వయంగా వీక్షించి ఆనందించేవారమని అన్నారు. కళాకారులను గౌరవించడం గర్వకారణమని అన్నారు. 14 సం.ల ప్రాయంలోనే నాటక రంగంలో ప్రవేశించి, 5600 ప్రదర్శనలనిచ్చారన్నారు. కళలు, క్రీడలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ కళారంగానికి ప్రత్యేక గుర్తింపు వుంటుందన్నారు. జిల్లాకు చెందిన ఒకరికి పద్మ భూషణ్, ముగ్గురికి పద్మ శ్రీ రావడం గర్వకారణమన్నారు. దేశం కోసం మనే నాటికతో గోపాలరావు నాటక ప్రస్థానం ప్రారంభమైనదన్నారు. 5,600 ప్రదర్శనలు ఇవ్వడం చిన్న విషయం కాదన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని,చిన్నారులు ప్రతిష్టాత్మక పద్మ అవార్డులు అందుకోవాలన్నారు. పద్మ శ్రీ అవార్డుకు ఎంపికైన యడ్ల గోపాల రావు మాట్లాడుతూ ఈ రోజు జీవితంలో మరుపురాని రోజని అన్నారు. అవార్డుకు ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డు పొందడంలో విభిన్న వర్గాల సహకారం మరువలేనిదన్నారు. తన తండ్రి కళాకారులని, కళాభిమానులు. వారి ఆశీస్సులు అందాయని, ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారని చెప్పారు.్యం తెలుగు భాష స్వంతమని, దానిని పరిరక్షించుకోవాలసిన బాధ్యత మనందరి మీద వుందని తెలిపారు.పురస్కారం ప్రకటించడమంటే తెలుగు భాషను గౌరవంచడంగా భావిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఒక తెలుగు పద్యాన్ని వినిపించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైనది. అవార్డుకు ఎంపికైన యడ్ల గోపాల రావు ను ఘనంగా సన్మానించారు. వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పండితులు అందించగా, పట్టు వస్త్రాలతో అతిథులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, బిసి కార్పొరేషన్ ఇడి జి.రాజారావు, రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహన్ రావు, విశ్రాంత జిల్లా జడ్జి పప్పల జగన్నాథ రావు, తహశీల్దార్ సుధాసాగర్, బండారు చిట్టిబాబు, నటుకుల మోహన్, సురంగి మోహన రావు, కె విజే రాధా ప్రసాద్, తెలుగు రచయితల వేదిక అధ్యక్షులు నాగేశ్వరరావు, మిత్ర సంస్థ ప్రతినిధి దుప్పల వెంకట రావు, శ్రీకాకుళం కళాకారుల సమాఖ్య అధ్యక్షులు చిట్టి వెంకట రావు, వి.జగన్నాథం నాయుడు, డా నిక్కు అప్పన్న, బి.ఏ.మోహన రావు, చీకటి రామారావు, గజల్ వాసుదేవాచారి, కళాకారులు, రచయితలు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 9 వ తేదీన శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి

# దివ్య కళ్యాణ మహోత్సవం

- స్వామి వారి కళ్యణోత్సవానికి భక్తులు విరివిగా హాజరు కావాలి
- గ్రామీణ ప్రాంతాలు సశ్య శ్యామలంగా ఉండాలని ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపుడుతున్నాము
- స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న బోకం శ్రీనివాస్ యూత్

విశాఖ రూరల్ : దుష్టశిక్షణ, శిష్టసంరక్షణ చేయుటకై భూలోకంలో అవతరించిన శ్రీ మహావిష్ణువు యొక్క ముఖ్య అవతారమే నృసింహావతారము. ఆ మహిమాన్వితమైన శ్రీమన్నారాయణుని అంశగా ఉత్తర భారతంలోని ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, ఆధ్యాత్మికవేత్త బోకం శ్రీనివాస్ (నెం-9 శ్రీనివాస్) ఆర్థిక సహాయంతో ఈ నెల 9వ తేదీ మహామాఘి (మాఘ పౌర్ణమి) సందర్భంగా విశాఖ రూరల్ సబ్బవరం మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దివ్య కల్యాణ మహొూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు రాధా కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు మరియు బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులు తెలియజేశారు. గత రెండు దశాబ్దాలుగా బోకం శ్రీనివాస్ తన స్వీయ నిధులతో మానవ సేవే మాధవ సేవగా భావించి తోటివారికి సహాయం చేస్తూ పరోపకారిగా ఎన్నో సహాయ సహకారాలందజేస్తున్నారు. ఇదే తరుణంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా నేను సైతం.. అంటూ ఎంతో మంది యువకులను ఆధ్యాత్మికతవైపు నడిపిస్తూ ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే బోకం శ్రీనివాస్ స్వగ్రామమైన తవ్వవానిపాలెంలో ఆదిదేవుడైన శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దివ్య కల్యాణ మహొూత్సవాన్ని నిర్వహించుటకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. సింహాచలం దేవస్థానం నుండి ఋత్విక్కులు, అర్చకులతో కూడిన ప్రత్యేక బందాన్ని ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధన తలపెట్టినట్టు తెలిపారు. దీని విషయమై విశేష ప్రచారం కల్పించే నిమిత్తం వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా కృషి చేస్తున్నారు. ముఖ్యంగా యువత చెడుతోవన



పట్టకుండా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, వారిలో ఆధ్యాత్మిక భావన వెల్లివిరియాలని వారిని దైవ కార్యక్రమాల వైపు నడిపిస్తున్నారు. భారీ సంఖ్యలో భక్తులురూరల్ ప్రాంత ప్రజలు హాజరై స్వామి వారి కల్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించ తరించవలసినదిగా బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులు కోరుతున్నారు. ఈ కల్యాణ మహొూత్సవం మహా మాఘి (మాఘ పౌర్ణమి తేది. 09-02-2020 అనగా ఆదివారం సాయంత్రం గం. 5 నుండి ప్రారంభమౌతుంది. పూజలో పాల్గొనే భక్తులు పసుపు, కుంకుమ, పండ్లు, పువ్వులు తదితర పూజా సామగ్రి తీసుకురావాలవి యూత్ సభ్యులు కోరారు. రాధా కృష్ణ ఆలయ మూడవ వార్షికోత్సవ సందర్భంగా అదే రోజు మధ్యాహ్నం గం. 12.00 నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలంతా స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించాలని బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులు కోరారు.



శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి ప్రీతిపాత్రమైన స్వర్ణ సంపెంగి పూలను (సుమారు 25 లక్షల విలువ గలవి) దేవస్థాన అధికారులకు అందజేస్తున్న బోకం శ్రీనివాస్ దంపతులు (ఫైల్ ఫోటో)

## శంకరాచార్య సాంప్రదాయ పీఠాల్లో

# శారదాపీఠం విశిష్టమైంది

- ముగిసిన శాస్త్ర మహాసభలు
- ఉత్తమ పండితునికి పీఠాధిపతులచే స్వర్ణకంకణధారణ
- స్వరూపానందేంద్ర వ్యాఖ్యానంలో ముద్రించిన తత్త్వమసి గ్రంథం ఆవిష్కరణ



పెందుర్తి : జగద్గురు శంకరాచార్య సంప్రదాయ పీఠాల్లో విశాఖ శ్రీ శారదాపీఠం దేశంలోనే విశిష్టతను సంపాదించుకుందన్నారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి. శంకరాచార్య భాష్యాన్ని వివేకంతో విచారణ చేసిన దేశంలోనే ఏకైక పీఠం విశాఖ శారదపీఠమని తెలిపారు. శారదాపీఠం నుంచి అద్భుతమైన గ్రంథాలు ఎన్నో వెలువడ్డాయని వివరించారు. శంకరాచార్యుని ఉపాసన విధానాన్ని, కైంకర్య విధానాన్ని పాటించడంలో ఎపుడూ ముందున్నామని స్పష్టం చేసారు. విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహించిన శాస్త్ర మహాసభల్లో ఆయన మాట్లాడారు. హైందవ ధర్మ శాస్త్రంలోని తర్కము, వ్యాకరణం, మీమాంస ఇత్యాది అంశాలతో పాటు బ్రహ్మ జిజ్ఞాసపైనా శాస్త్ర మహా పండితులు చర్చించారు. సంపూర్ణంగా సంస్కృత భాషలోనే శాస్త్ర మహాసభ సాగడం విశేషం. ఈ సభల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పండితులు శ్రీష్టి లక్ష్మీ ప్రసన్నాంజనేయ శర్మకు పీఠాధిపతులు స్వర్ణ కంకణ ధారణ చేశారు. ఈ సందర్భంగా తత్వమసి గ్రంథాన్ని పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర ఆవిష్కరించారు. ఈ గ్రంథానికి మహాస్వామి స్వరూపానందేంద్ర వ్యాఖ్యానం చేయగా వేదాంతాచార్యులు చాగంటి ప్రకాశరావు శర్మ సంకలనం అందించారు. జగద్గురువులు శంకరాచార్య భాష్యాన్ని విభిన్నంగా గ్రంథ రూపంలో తీసుకొచ్చిన ఘనత విశాఖ శారదా పీఠానికి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర స్పష్టం చేసారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సుదర్శన శర్మ సంపాదకీయంలో ముద్రించిన మరో గ్రంథాన్ని కూడా ఈ సందర్భంగా స్వామీజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు, సినీనటులు కృష్ణంరాజు దంపతులతో పాటు పలువురు మహా పండితులు పాల్గొన్నారు.

### శారదా పీఠాన్ని సందర్శించిన కృష్ణంరాజు

విశాఖ శారద పీఠంలో ఘనంగా నిర్వహిస్తున్న శారదపీఠం వార్షిక ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి, రెబల్ స్టార్ కృష్ణంరాజు కుటుంబ సమేతంగా శారదపీఠాన్ని సందర్శించారు. ఈ క్రమంలో ఆయన దంపతులు పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులను కృష్ణంరాజు అందుకున్నారు. కాగా శాస్త్ర మహాసభలతో ముగించనున్న ఈ ఉత్సవాల్లో రాజశ్యామల యాగం, నివాస చతుర్వేద హావనం యాగాలను నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు ప్రముఖ భాగవతులు విఠల్‌దాస్, మహరాజ్ బృందంతో భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్‌ను విశాఖపట్నం ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆద్యంతం మరింత అభ్యున్నతిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలు వాతో సత్కరించారు.

# 'గీతం జెమ్'లో అంబరాన్ని తాకిన యువజనోత్సవం




సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్-2020)లో శనివారం వందలాది మంది విద్యార్థుల కేరింతల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని తాకాయి.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు నిర్వాహకులుగా మారి నిర్వహిస్తున్న ఈ ఉత్సవానికి శనివారం ముఖ్యఅతిధిగా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ హజరై ఉత్సవాల ప్రత్యేక సావనీర్‌ను విడుదల చేశారు. వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జెమ్ కన్వీనర్ డాక్టర్ పి.మంజుశ్రీ, జెమ్ సిఇఓ కె.బి.విహార్ వర్మ, కార్యదర్శి ఉమాజానకి తదితరులు పాల్గొన్నారు.

వివిధ కళాశాలల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన విద్యార్థులతో గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణం కిటకిటలాడింది. విద్యార్థులను ఆకర్షించేందుకు గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఫేస్ పెయింటింగ్, ఫ్యాన్సీ డ్రస్, ఫేస్ మాస్కలతో ఉత్సవ వేదిక వద్ద తిరుగుతూ ఆకట్టుకున్నారు. జెమ్ యువజనోత్సవంలో భాగంగా విశ్వవిద్యాలయం ఆవరణలోని బాలయోగి కళా ప్రాంగణంలో సాయంత్రం నిర్వహించిన ఫ్యాషన్ షో, సంగీత, సాంస్కృతిక ఉత్సవాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు బృందగానాలు, పాశ్చాత్య నృత్యాలతో ఆహూతులను అలరించారు. ముగింపు ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా తెలుగు సినినటుడు సాయి ధర్మతేజ్ హజరై విద్యార్థులలో ఉత్సాహన్ని నింపాడు.



విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేచిన వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు , రొంగలి జగన్నాథం మరియు కోలా గురువులు .

## ఏపీకి మరోసారి కేంద్రం దగా

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రం మరోసారి మోసం చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ధ్వజమెత్తారు.

ఈసారి కూడా కేంద్ర బడ్జెట్ గతంలో మాదిరి అంకెల గారడీగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు గుండు సున్నా చూపించారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు ప్రస్తావనే లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించే దిశగా పావులు కదుపుతున్నారని ఆరోపించారు.

## ఈ నెల 5న
## టూతేలాగే ప్లే స్కూల్ మరియు డే కేర్ ప్రారంభం

*ముఖ్య అతిథిగా హాజరు కానున్న విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్*




విశాఖ సిటీ : అంతర్జాతీయ ప్రమాణాలతో నగరంలో ఏర్పాటు కానున్న టూతేలాగే ప్లే స్కూల్ మరియు డే కేర్ సెంటర్‌ను ఈ నెల 5వ తేదీన స్థానిక పెదవాల్తేర్ డాక్టర్స్ కాలనీలో ( నియర్ విశాఖ ఐ హాస్పిటల్ ) ప్లాట్ నెం. 2, డోర్ నెం. 8-4-13 ప్రారంభించనున్నట్లు టూతేలాగే యాజమాన్యం తెలియజేసింది. ఈ ప్రారంభోత్సవానికి విఎంఆర్‌డిఎ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరౌతారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మరో అద్భుత బడ్జెట్ ఇది

### ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

విజయవాడ: మోదీ ప్రభుత్వం మరో అద్భుత బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ అన్నారు. నేటి బడ్జెట్‌తో త్వరితగతిన వ్యవసాయరంగం అభివృద్ధి సాధిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అన్ని రంగాల్లో వృద్ధితో భారత్ 5ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థకు చేరుతుందన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభా స్పీకర్ తమ్మినేని సీతారాంను విశాఖపట్నం గవర్నర్ బంగ్లాలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శులు చొక్కాకుల వెంకటరావు, రొంగలి జగన్నాథం.



విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా విశాఖ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



శనివారం విఎంఆర్‌డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త కె కె రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఎమ్మెల్యే గుడివాడ అమర్ నాథ్, అనిల్ కుమార్ రాజు, విశ్వనాధ రాజు, దివాకర్ పక్కి, పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com